నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
సోమవారం 24 మార్చి 2025 | పేజీలు 8

# జలజీవన్ మిషన్‌లో జలగలు!!

- దర్శి నియోజకవర్గంలో నిధులు గోల్‌మాల్
- వైసిపి పాలనలో భారీ కుంభకోణం
- పనులు చేయకుండానే కోట్లాది రూపాయలు ప్రజాధనం పక్కదారి
- నియోజకవర్గంలో 50 శాతం కూడా పురోగతి లేని పనులు
- ఎక్కడా కనిపించని ఇంటింటా కుళాయి
- కూటమి ప్రభుత్వం విచారణ చేపట్టినా ఫలితం మాత్రం శూన్యం
- 7 నెలలు కావస్తున్నా ప్రభుత్వానికి జమ కాని నిధులు
- జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు డిమాండ్

జల జీవన్ మిషన్‌ను అవినీతి జలగలు పట్టి పిప్పిచేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని తూట్లు పొడిచారు. గత వైసిపి ప్రభుత్వంలో దర్శి నియోజకవర్గలో 'జల జీవన్' మిషన్‌లో భారీ కుంభకోణం జరిగింది. ఇంటింటి కుళాయిలు పేపర్లకే పరిమితం అయ్యాయి. చేయని పనులను చేసినట్లు బిల్లు చేసుకొని కోట్ల రూపాయిలు ప్రజాధనాన్ని దర్జాగా దోచుకున్నారు. అవినీతి అక్రమార్కులపై కూటమి సర్కార్ విచారణ చేపట్టినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. విచారణ చేపట్టి 7 నెలలు గడుస్తున్నా...ఇంత వరకు పక్కదారి పట్టిన ప్రజాధనం ప్రభుత్వ ఖజానాలోకి రాలేదు. అక్రమార్కులపై చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా దర్శి 'జల జీవన్' మిషన్ అక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి అవినీతి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.



సూర్యప్రతినిధి, ఒంగోలు

గ్రామాల్లో కొళాయిల ఏర్పాటు ద్వారా ఇంటింటికి నీరు అందించే జలజీవన్ మిషన్‌లో భారీ కుంభకోణం బట్టబయలైంది. దర్శి నియోజకవర్గంలో నాటి వైసిపి ప్రభుత్వ హయాంలో జలజీవన్ మిషన్‌లో ఇంటింటికి తాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవే శపెట్టిన బృహత్తర కార్యక్రమా నికి జలజీవన్ మిషన్ పైపులు

మిగతా 3లో

# పెద్దగంజాంకు సీఎం చంద్రబాబు

**24న క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే ఏలూరి పర్యటన**
**సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి**
**మండల అధ్యక్షులు, ముఖ్యనేతల కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్‌న్యూస్: సీఎం నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 1న పర్చూరు నియోజకవర్గంలోని చిన్నగంజాం మండలం పెదగంజాం గ్రామంలో పర్యటన ఖరారైనట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడించారు. దీంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హుటాహుటిన చంద్రబాబు పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు విజయవంతానికి చర్యలు చేపట్టే పనిలో నిమగ్నమయ్యారు. అందులో భాగంగా తెదేపా ముఖ్య నేతలతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్ర స్థాయి పరిశీలనకు సోమవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో పెదగంజాంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెదేపా నేతలు, జనసేన, భాజాపా ముఖ్యులతో కలసి పర్యటించేందుకు శ్రీకారం చుట్టారు. రెవెన్యూ, పోలీస్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం చంద్ర



బాబు పర్యటనపై చేపట్టాల్సిన అంశాలను పరిశీలించనున్నారు. సీఎం చంద్రబాబు బహిరంగ సభ, పింఛన్ల పంపిణీ వంటి వివిధ కార్యక్రమాల అమలును పర్యవేక్షించనున్నారు. పర్యటన విజయవంతానికి మండల అధ్యక్షులు ముఖ్యనేతలను ఎమ్మెల్యే ఏలూరి సిద్ధం చేశారు.

# పాత భూరికార్డులు తారుమారు

**42 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసేందుకు యత్నం**
**1992 నుంచి 2020 వరకు నిషేధిత జాబితాలో ఉన్న 2,3,4,5 సర్వే నెంబర్లు**
**విశ్రాంతి ఉద్యోగితో చేతులు కలిపి రికార్డులు మార్చిన వైనం**
**ఒకే కుటుంబంలో నలుగురికి 42 ఎకరాల భూమిని ముట్టజెప్పిన అధికారులు**
**2009లో భూమి లేని ఎనిమిది మంది పేద రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసిన రెవెన్యూ యంత్రాంగం**
**తమకు న్యాయం చేయాలని 2019లో కోర్టును ఆశ్రయించిన రైతులు**
**కోర్టులో ఉండగానే ప్రభుత్వ భూమిని సెటిల్‌మెంట్‌గా మార్చిన అధికారులు**
**తమకు న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యం అంటున్న రైతన్నలు**

పామూరు, మేజర్‌న్యూస్: రెవెన్యూ రికార్డుల తారుమారులో 42 ఎకరాల ప్రభుత్వ భూమి కాజేసేందుకు చేసిన యత్నం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత వైసిపి ప్రభుత్వంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది సహకారంతో విశ్రాంతి ప్రభుత్వ ఉద్యోగి వారి సంబంధికుల పేర్లతో రికార్డులో చేర్చారు.

మండలంలోని గుమ్మలంపాడు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 2, 3, 4, 5 నెంబర్లలో ఉన్న 42 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక ప్రభుత్వ మాజీ ఉద్యోగి కాజేసేందుకు కుట్రపన్నారు. 42 ఎకరాల ప్రభుత్వ భూమిపై కన్నేసిన మాజీ ప్రభుత్వ ఉద్యోగి వారి కుటుంబ సభ్యులు (ఎన్ఆర్ఐ)లకు ధారాదత్తం చేశారు. 1992 నుంచి 2020 వరకు ఆ పొలాలు నిషేధిత



జాబితాలో రెవెన్యూ అధికారులు పొందుపరిచారు. 9 మంది పేద రైతులను గుర్తించి 2009లో రెవెన్యూ అధికారులు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేశారు. 1బిలో కూడా 9 మంది రైతుల పేర్లను పొందుపరుస్తూ 2009లోనే నమోదు చేశారు. అధికారుల అండదండలతో రికార్డులు తారుమారు చేసి ఆన్‌లైన్ ఎక్కించుకున్న విశ్రాంతి ఉద్యోగి సాగులో ఉన్న 9 మంది రైతులపై పొలం మాది అంటూ దౌర్జన్యానికి పూనుకోవడంతో ఓఎస్ 205/2019లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానంలో వాదోపవాదాలు జరుగుతున్న తరుణంలోనే విశ్రాంతి ఉద్యోగి అధికారులతో చేతులు కలిపిన రెవెన్యూ అధికారులు నిషేధిత జాబితా నుండి 22(ఏ) 2020లో తొలగించారు. న్యాయస్థానంలో జరుగుతుండగా అసైన్మెంట్ జాబితా నుండి

మిగతా 3లో




3 లో...

## ట్రాఫిక్ సమస్య నివారణకు చర్యలు: ఎమ్మెల్యే ఇంటూరి

# ఒంగోలులో ఇఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

**పార్లమెంట్‌లో కోరిన ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో ఇఎస్ఐ హాస్పిటల్‌ను స్థాపించాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పార్లమెంట్ సమావేశంలో కోరారు. రూలు - 377 క్రింద ఒంగోలులో ఇఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుపై పార్లమెంట్‌లో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 26 జిల్లాలు ఉండగా, కేవలం 12 జిల్లాలలో మాత్రమే ఇఎస్ఐ వైద్యశాలలు వున్నాయని, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం ఉన్న ప్రకాశం జిల్లాలో 3,003 చిన్న, మధ్యతరహా, పెద్ద కర్మాగారాలలో 86,000 మంది ఉద్యోగ కార్మికులు



వున్నారని, జిల్లా కేంద్రం ఒంగోలులో ఇఎస్ఐ హాస్పిటల్ లేకపోవుటచే ప్రైవేటు వైద్యశాలలలో చికిత్స ఖర్చులు భరించలేక వారంతా చాలా ఇబ్బందిపడుచున్నారని తెలిపారు. దీంతో ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ కార్మికులు, కార్మిక సంఘాలు సంవత్సరాల తరబడి ఒంగోలులో ఇఎస్ఐ హాస్పిటల్ స్థాపించాలని కోరుచున్నారని, జిల్లా అధిక విస్తీర్ణం, ఎక్కువ కర్మాగారాలు, హెచ్చు కార్మికులు వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఒంగోలు జిల్లా కేంద్రంలో ఇఎస్ఐ హాస్పిటల్ స్థాపించాలని కోరారు.



4 లో...

## సీఎం పర్యటన జయప్రదం చేయండి: కలెక్టర్



## శ్రీధర్ లేని లోటు తీర్చలేనిది ఆయన మృతి బాధాకరం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, బాపట్ల జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి , బాపట్ల జిల్లా ఎఐటి యుసి ఉపాధ్యక్షులు కామ్రేడ్ జెబి శ్రీధర్ ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యం తో మరణించిన విషయం తెలుసుకొని ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తన్నీరు సింగర కొండ, ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి భక్తుల శామ్యూల్,ఏ ఎన్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చార్వాక, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు, నియోజకవర్గ ఇన్చార్జి గుదే రాజారావు, టిడిపి నాయకులు పఠాన్ రాజేష్ జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, మాల మహానాడు నాయకులు శీలం రోజున బాబు, బిసి సంక్షేమ సంఘం నాయకులు బాపట్ల రవికుమార్ మద్ది బోయిన తాతయ్య తదితరులు నివాళులర్పించారు.

## నిషేధిత జాబితా నుంచి 271 ఏను తొలగించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: నిషేధిత భూముల జాబితా నుండి 571 నెంబర్ తొలగించిన విధంగా 271 ఏ.ను కూడా తొలగించి రైతులను ఆదుకోవాలని జనతాదళ్(యస్)పార్టీ అధ్యక్షులు తాతా సాయి బాబు కోరారు. ఆదివారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక నిషేధిత భూములకు విముక్తి కల్పించారని,అదేవిధంగా డెల్టా ప్రాంతంలో ఉన్న భూములను కూడా 271 ఏ.నుండి తొలగించి పేద రైతులను ఆదుకొనాలని ఆయన కోరారు.ప్రకాశం జిల్లాలో ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు 80 ఏళ్ల నాటి భూమికి విముక్తి కల్పించినట్లు తెలియ వచ్చిందని,అదేవిధంగా కనిగిరిలో 511వ నెంబర్ గల భూమికి అక్కడి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి 511 నెంబర్ భూమికి విముక్తి కల్పించారని సాయిబాబు తెలిపారు.ఈ ప్రాంత వాసులు 9 సంవత్సరాల నుండి నరకయాతన అనుభవిస్తున్నారని,రైతుల మొరాలకించి నిషేధిత భూముల నుండి ఈ ప్రాంత భూములను 271ఏ. నుండి విముక్తి కలి గించాలని సాయిబాబు కోరారు.

## సంపూర్ణ ఆరోగ్యం ధ్యానశక్తితోనే సాధ్యం



రేపల్లె, మేజర్‌న్యూస్: ధ్యాన శక్తితో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని రిటైర్డ్ డిఫెన్స్ ఇంజనీర్ ఎస్.లలిత ప్రసాద్ అన్నారు. ది స్పిరిచ్యువల్ సొసైటీస్ సహకారంతో పట్టణంలోని తటవర్తి రామ్మోహనరావు కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన అఖండ ధ్యాన శిక్షణా జ్ఞాన బోధ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిద్రలేచినది మొదలు ఉరుకులు, పరుగుల జీవనం. అభద్రతా భావం, కనీసం తమ ఆరోగ్యంపై దృష్టి మరల్చలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవిత పోరాటంలో మానసిక, శారీరక రుగ్మతలు పొందుతూ మనోవేధనకు గురవుతున్నార న్నారు. నిత్యం కొంత సమయాన్ని ధ్యానం చేయటంతో మానసికంగా, శారీరకంగా ఆరోగ్యం చేకూరుతుందన్నారు. మానసిక ప్రశాంతతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుదల, ఆత్మస్థైర్యం వంటివి పొంద వచ్చన్నారు. 41రోజుల పాటు నిర్వహిస్తున్న ధ్యాన శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవా లని కోరారు. కార్యక్రమంలో నిర్వహకురాలు బందురు లక్ష్మి, సభ్యులు మంజుల, నీలిమ, నిరంజన్, ప్రసన్నాంజనేయులు, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యంలో నిరుద్యోగ యువత ఉద్యోగాలు పొందాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ద్వారా నిరుద్యోగ యువత ఉద్యోగాలు పొందాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత రక్షణ శాఖ వివిధ దళాల రిక్రూట్మెంట్లో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుడుతూ, నూతనంగా ప్రవేశపెట్టిన అగ్ని పథకంలో భాగంగా ఆర్మీ నందు ఉద్యోగాల ప్రకటన జారీ అయినదని జిల్లా కలెక్టర్ తెలిపారు.అగ్ని జనరల్ డ్యూటీ, అగ్ని వీర్ టెక్నికల్, అగ్ని వీర్ ఆఫీస్ అసిస్టెంట్ / స్టోర్ కీపర్ టెక్నికల్ అగ్ని విర్ ట్రేడేస్మేన్ విభాగాలలో ఉద్యోగ నియామకాలు జరుగుతాయని అన్నారు. అర్హులైన యువత నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తుందని తెలిపారు.ఈ ఉద్యోగ నియామకము నకు రాత పరీక్షను ఆన్లైన్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ వ్రాత పరీక్ష మొద టిసారిగా తెలుగులో కూడా నిర్వహించుచున్నారని, అదే విధంగా ఎన్. సి. సి నందు ఏ.బి.సి సర్టిఫికెట్ లు ఉన్నవారు, క్రీడాకారులకు ప్రత్యేక బోనస్ మార్కులు ఉంటాయని అని తెలిపారు. ఐటిఐ / డిప్లమా చేసిన వారు అగ్ని టెక్నికల్ విభాగానికి అర్హులు అని అన్నారు. జిల్లాలోని ఆసక్తిగల యువకులు ఏప్రిల్ 10 2025 వ తేదీ లోపు www.joinindianarmy.nic.inవెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ తెలిపారు.నియామక వివరాలను పై వెబ్సైట్ లో తెలుసుకోవచ్చునని, ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని యువత తమ భవితకు మార్గం సులభం చేసుకోవాల్సిందిగా కోరారు.

# అస్తమించిన ఎర్ర సూరీడు సిపిఐ శ్రీధర్




బాపట్ల, మేజర్‌న్యూస్: వ్యవసాయ కూలీలకు, కార్మికులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికై పోరాటాల బాట లో ఉద్యమాలు చేసి సిపిఐ పార్టీ పేదల పక్షాన ఎప్పుడూ ఉంటుందని పేదల జీవితాల్లో వెలుగునిచ్చిన ఎర్ర సూరీడు జెల్డీ భాగ్య శ్రీధర్ ఆదివారం తెల్లవారుజామున ప్రకృతి సూర్యుడు ఉదయించే లోపు పేదల సూర్యుడు అస్తమించారు. గతంలో పాత్రికేయుడిగా పేదల కష్టాల వాణి లిఖితపూర్వకంగా అందించారు 20 సంవత్సరాలు పాటు. సిపిఐ పార్టీ పిలుపు మేరకు జిల్లా బాధ్యతలు స్వీకరించి ఎన్నో ఉద్యమాలు చేసి పేదల పక్షాన నిలబడ్డారు. శ్రీధర్ ఉన్నాడన్న ధైర్యం కార్మికులకు కర్షకులకు పేదలకు అండగా ఉండేది. ఉమ్మడి గుంటూరు జిల్లా, బాపట్ల జిల్లా సిపిఐ పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు భాగ్య శ్రీధర్ అనారోగ్యం కారణంగా ఆదివారం తెల్లవారుజామున కాలం చెల్లించారు. మింగుడు పడని వార్త తెలియడంతో సిపిఐ పార్టీ నాయకులు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు, కార్మిక సంఘాలు, ఎందరో ప్రముఖులు చేరుకొని ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ పార్టీ జెండా నీడలో ఉంటూ తన కంటూ గూడు ఏర్పాటు చేసుకోకుండా పేద ప్రజల నివాస స్థలాల కోసం అలుపెరగని పోరాటం చేసి అమరుడైన ఎర్ర సూర్యుడు శ్రీధర్ అంటూ జేజేలు పలికారు.

# క్రికెట్ స్టేడియంకు కెప్టెన్ సి.కె.నాయుడు పేరు పెట్టాలి: వేల్పూరి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: విశాఖ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం కు దేశ మొట్ట మొదటి క్రికెట్ కెప్టెన్ సి.కె.నాయుడు పేరు పెట్టాలని కాపు ఉద్యమనేత వేల్పూరి శ్రీనివాసరావు సిఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వ్రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. ఆదివారం భట్టిప్రోలులో విలేకరులతో మాట్లాడుతూ క్రీడల్లో అత్యంత ప్రతిభ, విజయాలు సాధించిన వారి పేర్లు స్టేడియంల కు పెట్టి క్రీడాకారులను గౌరవించు కోవాలని కోరారు.ముఖ్యంగా రాష్ట్రంలో క్రీడాకారుల పట్ల 75 సంవత్సరాల నుండి వివక్ష కొనసాగుతూనే ఉన్నదని,ఇటీవల ఒలింపిక్స్ గేమ్స్ లో కాంస్య పతకం సాధించిన సాధారణ కూలీ కుటుంబానికి చెందిన శ్రీకాకుళం జిల్లా కు చెందిన కరణం మల్లీశ్వరికి కూడా సరైన గౌరవం ప్రభుత్వం ఇవ్వలేదని శ్రీనివాసరావు పేర్కొన్నారు.కుల, మత,ప్రాంత విబేధాలు క్రీడాకారులకు ఉండవని, ప్రభు త్వం క్రీడాకారులు కు ప్రోత్సాహం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం లోని యువత అవినీతి పరులు, సంఘ విద్రోహ శక్తులుగా మారే ప్రమాదముందని,అందువల్ల త్యాగ పురుషులు,పోరాట వీరుల పేర్లు మాత్రమే పెట్టాలని సియం చంద్ర బాబు నాయుడును శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

# 19న ప్రసన్నాంజనేయస్వామి ఆలయ కుంభాభిషేకం



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కుంభాభిషేకం మే 19వ తేదీన అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు అర్చకులతో సమావేశమయ్యారు. మే నెల 14వ తేదీ నుంచి 19వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు జరగనున్నాయి. మే నెల 14 నుంచి 18 వరకు జరిగే పూజా కార్యక్రమాలకు ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ వేదపండితులు సూరివరపు వెంకట శివరామకృష్ణ నేతృత్వంలో ప్రత్యేక పూజలు జరుగనున్నాయి.19న శృంగేరీ పీఠాధిపతులు విదుశేఖర భారతీ తీర్థస్వామీజీ ద్వారా కుంభాభిషేకం, ముఖ మండపం పునఃప్రారంభం జరుగుతుంది. ఈ సందర్భంగా వచ్చే భక్తులు, దాతలు, అధికారులకు వసతి సదుపాయాలు, సౌకర్యాల గురించి సమావేశంలో చర్చించారు. భారీ అన్నసంతర్పణ జరగనుండటంతో ఏర్పాట్లు సమీక్షించారు. దీనికి సంబంధించి ఏదేనీ సూచనలు, సలహాలు ఉన్నట్లయితే నేరుగా తమకు తెలియజేయవచ్చని సహాయ కమిషనర్ ఎం తిమ్మానాయుడు వెల్లడించారు. సమావేశంలో వేదపండితులు వంగల హరిశంకరావధాని, ప్రధానార్చకులు కోట లక్ష్మీనారాయణ, అర్చకులు ఎస్ఎస్ఆర్ ఆచార్యులు, వేలమూరి శ్రీరామ్మూర్తి, కోట గిరిధర్ కిషోర్, అన్నవరపు మారుతీ వెంకట సత్యనారాయణమూర్తి, చదలవాడ చంద్రశేఖర్, శ్రీనివాసకుమార్, లక్ష్మీనారాయణ, జితేంద్ర, కోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌కు నివాళులర్పించిన నామన



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేసి మకుటం లేని మహారాజుల జీవించి పేదల కష్టాలే తన కష్టాలుగా భావించి ఎన్నో సమస్యలకు పరిష్కార దిశగా కృషి చేసిన బాపట్ల సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, బాపట్ల జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి , బాపట్ల జిల్లా ఎఐటియుసి ఉపాధ్యక్షులు కామ్రేడ్ జెబి శ్రీధర్ అకాల మరణాన్ని చింతిస్తూ బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ తరపున పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ.



## అమ్మవారిని దర్శించుకున్న న్యాయమూర్తులు

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖీ అమ్మవారి ఆలయానికి ఆదివారం ఏపీ హైకోర్టు



న్యాయమూర్తి జస్టిస్ గుణరంజన్ సతీమణి విజిత, కుమారుడు గిరీష్, కుమార్తె గ్రీష్మ, రైల్వే కోర్టు జడ్జి పి రమాదేవి, నూజువీడు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి వెంకటేశ్వరరావు లు ఆదివారం శ్రీ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు వీరికి ఈ సందర్భంగా ఆలయ సాంప్రదాయం ప్రకారం వేద ఆశీర్వచనము, అమ్మవారి జ్ఞాపికతో సత్కరించడమైనదని కార్య నిర్వహణ అధికారి జి నరసింహమూర్తి ప్రకటనలో తెలిపారు.

## రూ 3.18 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వేమూరు మండలం వేమూరు గ్రామానికి చెందిన కొల్లిపర అపర్ణ హార్ట్ ఆపరేషన్ చేయించుకున్నారు.నాదెండ్ల రామకృష్ణ,అన్నె వీరాంజనేయ ప్రసాద్,పెరవలి గ్రామానికి చెందిన విష్ణుమొలకల రామారావులు అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్సలు చేఇంచుకున్నారు.చికిత్సల కోసం అయిన బిల్లుల ను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనందబాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో కొల్లిపర అపర్ణ కు రూ 1,79,940 లు,నాదెండ్ల రామకృష్ణ కు రూ 55,684 లు,విష్ణుమొలకల రామారావు కు రూ 52,983 లు, అన్నె వీరాంజనేయ ప్రసాద్‌కు రూ 30,000 లు, మొత్తం రూ 3,18,607లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు ఆనందబాబు అందించారు. ఈ కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా,దాది లక్ష్మణరావు,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



అద్దంకి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ధర్మవరం గ్రామ పంచాయతీ లో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించడం జరిగింది. స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో సింగయ్య ఈఓఆర్డి ప్రసాద్ రావు సూచనలతో సర్పంచ్ చావల కళ్యాణి సహకారంతో గ్రామంలోని రోడ్ల పక్కన ఉన్న చెత్త మరియు పేడ దిబ్బలను తొలగించి శుభ్రం చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు తెలిపారు. ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న పేడ దిబ్బలు, చెత్తను ట్రాక్టర్లు, డోజర్ సహాయంతో యుద్ధ ప్రాతిపదికన తొలగింపు చర్యలు చేపట్టారు.

# ట్రాఫిక్ సమస్య నివారణకు చర్యలు: ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో చాలా రోజుల నుంచి ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని ఆ సమస్య నివారణకు పట్టణంలోని పామూరు రోడ్డు సర్కిల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి మహాదేవపురం రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కందుకూరు పట్టణంలో కోట్లాది రూపాయలతో వెచ్చించిన ఎం.ఐ. జి లేఔట్ మిగతా నియోజకవర్గాల కంటే ధరలు అధికంగా ఉన్నందువలన, ధరలను మార్పు చేయాలని మునిసిపల్ శాఖ మంత్రివర్యులు పి.నారాయణ వారిని కోరడం జరిగిందని త్వరలో ప్రజలకు అందుబాటు ధర లోకి తిరిగి ప్లాట్లను తీసుకురావడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా వచ్చిన చెక్కులను శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యం కోసం ఆసుపత్రులకు డబ్బు ఖర్చు చేసిన వారికి

## ఎంఐజి లేఅవుట్‌లో ఎక్కువ మంది ప్రజలకు భాగస్వామ్యం

## సీఎం సహాయనిధి కింద 20 మంది లబ్ధిదారులకు 20.50 లక్షల చెక్కుల పంపిణీ




సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూతనివ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు.. అధికారులకు వచ్చిన కొద్దినెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకురావటం తీసుకురావడం చంద్రబాబుకే సాధ్యమైంది అన్నారు.

లబ్ధిదారుల వివరాలు: వలేటివారిపాలెం మండలం చిన్నమ్మపాలెం గ్రామానికి చెందిన వెన్నపూస వీరాంజనేయులు - 67038/- రూపాయలు. వలేటివారిపాలెం మండలం పోలేనిచెరువు గ్రామానికి చెందిన బోగిరెడ్డి రమణమ్మ - 25000/- రూపాయలు. అంకభూపాలపురం గ్రామానికి చెందిన పెగడ అనంతయ్య - 32255/- రూపాయలు. వలేటివారిపాలెం పంచాయతీకి చెందిన చుండూరి మదనమోహనరావు - 62547/- రూపాయలు. కలవల్ల గ్రామానికి చెందిన స్వర్ణ సుశీల - 30028/- రూపాయలు, కలవల్ల గ్రామానికి చెందిన పచ్చవ ఆదిలక్ష్మమ్మ 162000/- రూపాయలు, లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన వేముల మనో రుత్విక్ - 300000/- రూపాయలు, వీరరాఘవని కోట గ్రామానికి చెందిన చెరుకూరి బెనర్జీ - 42564/- రూపాయలు, కామినేని రమణమ్మ - 157291/- రూపాయలు, సోమినేని శేషగిరిరావు - 81582/- రూపాయలు, మేదరమెట్ల పాలెం గ్రామానికి చెందిన కూరపాటి మాలకోడయ్య - 21380/- రూపాయలు, సత్యనారాయణపురం గ్రామానికి చెందిన మండవ బాలయ్య - 120583/- రూపాయలు పెద్దపావని గ్రామానికి చెందిన ముత్తినేని వేద యష్ణవి - 65711/- రూపాయలు, కందుకూరు పట్టణంలోని సిపాయిపాలెం కు చెందిన షేక్ అర్మాన్ - 249970/- రూపాయలు, పలుకూరు పంచాయతీలోని ఉన్నవారిపాలెం గ్రామానికి చెందిన ఉన్నం వెంకట నరసింహం - 98147/- ,నరిశెట్టివారి పాలెం గ్రామానికి చెందినముప్పాళ్ల లక్షమ్మ - 132096/- రూపాయలు,పందలపాడు గ్రామానికి చెందిన గోచిపాతాల యేసోబు 118151/- రూపాయలు, విక్కిరాలపేట గ్రామానికి చెందిన గుత్తా రామకోటయ్య - 49258/- రూపాయలు, గుడ్లూరు మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన బాలరాజు ఏడుకొండలురాజు - 78070/- రూపాయలు, పూరేటిపల్లి గ్రామానికి చెందిన పువ్వాడి వెంకటేశ్వర్లు - 58783/- రూపాయలు, శాఖవరం గ్రామానికి చెందిన తాటిపర్తి లలితమ్మ(ఎల్‌వోసి)కు మంజూరైన 100000 /- విలువైన (ఎల్‌వోసి) చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులందరు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, కూనం నరేంద్ర మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్‌లో జలగలు!!

**మొదటి పేజీ తరువాయి** లేకుండానే కోట్లాది రూపాయల నిధులు పక్కదారి పట్టాయి. పనులు చేయకుండానే నిధులు దారి మళ్లించి మింగేశారు. దర్శి నియోజకవర్గంలోని ముండ్లమూరు, తాళ్లూరు, దొనకొండ, కురిచేడు మండలాల్లో కోట్లాది రూపాయల జల జీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చి విచారణ జరిపారు. విచారణ జరిపి ఏడు నెలలు గడుస్తున్నా నేటికీ నిధులు ప్రభుత్వానికి జమ చేసిన దాఖలాలు లేవు. పొదిలి, ఒంగోలు ఈ అకౌంట్ నుంచి అడ్వాన్స్ రూపంలో దర్శి నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ ఏర్పాటు చేసేందుకు ఒక కోటి 70 లక్షలు 2022లో కాంట్రాక్టర్ పాపిరెడ్డి, వెంకట్రావు లకు చెల్లించారు. నేటికీ వారు పనులు చేయకపోగా తీసుకున్న కోట్లాది రూపాయల నిధులను ప్రభుత్వానికి జమ చేయడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. జలజీవన్ మిషన్ నియోజకవర్గంలో 50 శాతం మేర పురోగతి లేదు. జల జీవన్ మిషన్ పైపులు లేకుండా పనులు ప్రారంభం కాకుండానే నిధులు దారి మళ్ళించారంటే అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో అర్థం అవుతుంది. నాటి వైసిపి ప్రభుత్వంలో చలామణి అయిన విధంగానే నేడు కూడా అధికారులు వైసిపి వలలోనే దర్శి నియోజకవర్గంలో అధికారులు పనిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కోట్ల రూపాయలు అడ్వాన్స్ రూపంలో నిధులు తీసుకొని నేటికి జనజీవన్ మిషన్ పనులు ప్రారంభం కాలేదు. పర్యవేక్షించి పనులను ముందుకు నడిపించవలసిన అధికారులు తమకేమి సంబంధం లేదు అన్నట్లుగా పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు. కాంట్రాక్టర్ కోట్లాది రూపాయలు నిధులు డ్రా చేసుకొని పనులు ప్రారంభించిన దాఖనాలు కనిపించలేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చొరవ తీసుకొని జల జీవన్ మిషన్ పనులు ప్రారంభం చేయకుండానే నిధులు డ్రా చేసుకునేందుకు వత్తాసు పలికిన అధికారులపై చర్యలు తీసుకొని సత్వరమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని దర్శి నియోజకవర్గ ప్రజలకు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై తెదేపా, వైకాపా కన్ను


## వైస్ ఎంపిపి పదవి కోసం అధికార పార్టీ నేతల ముమ్మరంగా ప్రయత్నాలు


## స్థానిక ఎంపిటిసిలతో ఇరు పార్టీ నేతల మంతనాలు


పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఈ నెల 27న స్థానిక ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయడంతో యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు వైస్ ఎంపీపీ పదవికి ఎన్నికలు జరుగనున్నాయి. మండలంలో ఇప్పటి వరకు వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు పదవిలో ఉండగా వివిధ కారణాలతో అప్పటి ఎంపీపీ మంద లాజర్ ఎంపీపీ పదవికి రాజీనామా చేయడంతో అప్పటివరకు వైస్ ఎంపీపీగా ఉన్న కందుల వెంకటయ్య వైస్ ఎంపీపీ పదవికి రాజీనామా చేసి ఎంపీపీ కావడంతో పుల్లలచెరువు వైస్ ఎంపీపీ ఖాళీ ఏర్పడి ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఈ నేపథ్యంలో మండలంలో వైస్ ఎంపీపీ పదవిని దక్కించుకునేందుకు అధికార పార్టీ నేతులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.అందులో భాగంగా టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్‌బాబు వైస్ ఎంపిపి పదవి విషయం మండల అధినాయకులకు అప్పగించినట్లు పార్టీలో వినిపిస్తుంది. పుల్లలచెరువు వైస్ ఎంపిపి పదవిని ఎలాగైనా తమకే దక్కుతుంది అన్న ధీమాలో టీడీపీ నాయకులు ఉన్నారు. అలాగే వైసీపీ నేతలు కూడా వైస్ ఎంపీపీ పదవి తామే దక్కించుకోవలనే ఆలోచన ఉన్నారు. మండలంలో మొత్తం 15 మంది ఎంపిటీసీలు ఉండగా వైసీపీ నుంచి 11 మంది, టిడిపికి నలుగురు మాత్రమే ఉన్నారు. కానీ ఇటీవల కొన్ని రోజుల క్రితం ఎంపీపీ కందుల వెంకటయ్య టిడిపిలో చేరడంతో వారి సంఖ్య ఐదుకు చేరింది. మరో ముగ్గురు టీడీపీతో టచ్‌లో ఉన్నారని, ఎలాగైనా వైస్ ఎంపీపీ పదవిని టిడిపి దక్కించుకోవడం ఖాయమని టీడీపీ నేతలు చెబుతున్నారు. కానీ వైసీపీ నేతలు మాత్రం తమకు సభ్యుల బలం ఎక్కువ ఉందని తమ సభ్యులంతా పార్టీ నిబంధనలకు కట్టుబడి ఉన్నారని ఎలాగైనా వైస్ ఎంపీపీ పదవి ఒప్పందం ప్రకారం మల్లపాలెం ఎంపిటీసీ లింగంగుంట్ల రాములుకు దక్కేలా చేస్తామని వైసిపి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఒక్కసారిగా పుల్లలచెరువులో రాజకీయ వేడి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఏడాది మాత్రమే పదవి కాలం ఉండటంతో పార్టీల మధ్య ఉన్న పోటీ పదవిని దక్కించుకునేందుకు ఎవరి ప్రయత్నాలు వారు ముమ్మరం చేశారు.మరి ఇక్కడ ఎవరిది పైచేయిగా నిలుస్తుందో 27వ తారీకు వరకు వేచి ఉండాల్సి ఉంది.

# పాత భూరికార్డులు తారుమారు

**మొదటి పేజీ తరువాయి** తొలగించి సెటిల్‌మెంట్‌గా మార్చారు. సర్వే నెంబర్ 4లో 13 ఎకరాల 16 సెంట్లు 2007లో శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం పేరు మీద రెవెన్యూ రికార్డులో పొందుపరిచారు. పొలాన్ని కూడా ఆ విశ్రాంతి ఉద్యోగికి భూ రికార్డులలో ఎలా నమోదు చేశారో అర్థం కాని పరిస్థితి. రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి సాగులో ఉన్న మమ్మల్ని నాటి వైసిపి ప్రభుత్వం హయాంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా పలు కేసులు నమోదు చేయించారు. తమకు అధికారులు కేటాయించిన ప్రభుత్వ భూమిలో ఉద్యానవన పంటలు సాగు చేస్తున్న 9 మంది రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. తమకు న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యమని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ తీసుకొని రెవెన్యూ రికార్డులను తారుమారు చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకొని ప్రస్తుతం సాగులో ఉన్న మాకు న్యాయం చేయాలని రైతుల కోరుతున్నారు.


ANNEXURE - III
(SECTION - 22 (A) (1) (C) )
(For Immovable Properties Owned by Religious or Charitable Insitutions etc)
AGRICULTURAL PROPERTIES
DISTRICT: PRAKASAM REVENUE MANDAL : PAMURU
REGISTRATION SUB - DISTRICT : KANIGIRI REVENUE VILLAGE : GUMMANAMPADU


ANNEXURE - 1
DETAILS OF IMMOVABLE PROPERTIES FALLING UNDER SECTION 22-A(1)(a) OF THE REGISTRATION ACT, 1908 FOR PROHIBITION





# ఆటో బోల్తాపడి ఒకరు మృతి

దర్శి, మేజర్‌న్యూస్: ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. మండలంలోని తూర్పు వెంకటాపురం గ్రామానికి చెందిన గుంటూరు వీర బ్రహ్మచారి దర్శి టౌన్‌లో కార్పెంటర్‌గా పనిచేస్తూ ప్రతిరోజు తన గ్రామం నుండి దర్శికి వచ్చి పని చేసుకొని తిరిగి సాయంత్రం ఇంటికి వెళ్తుండేవాడు. ఈక్రమంలో మృతుడు కార్పెంటర్ పని నిమిత్తం ఉదయం ఇంటి నుండి దర్శి టౌన్ కి వచ్చి పని ముగించుకొని రాత్రి సమయంలో ఆటోలో ఎక్కి వెళ్తుండగా తూర్పు వెంకటాపురం గ్రామంలోని శివాలయం మూలమలుపు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో వీర బ్రహ్మచారి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ ఎం.మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి: ఎమ్మెల్యే

అమృతలూరు (భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: కష్టపడి,చమటోర్చి పండించిన పంటలను తక్కువ రేట్లకు అమ్ముకొనకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే పంటలను అమ్ముకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన అమృతలూరు గ్రామంలో ది. అమృతలూరు కో ఆపరేటివ్ రూరల్ క్రెడిట్ సొసిటీ లిమిటెడ్ కార్యాలయం లో ఏపీ మార్కెఫెడ్ మరియు నాఫెడ్ వారి ఆధ్వర్యంలో పెసలు, మినుములు కొనుగోలు కేంద్రం-ఏ సి ఆర్ సి ఎస్ లిమిటెడ్ కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి వేమూరు శాసన సభ్యులు ఆనంద బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ ఆరుగాలం పండించిన పంటను అతి తక్కువ రేట్లకు బజారు మార్కెట్లో అమ్ముకొనకుండా గిట్టుబాటు ధరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకు ని,ఆ కేంద్రాలలో మాత్రమే అమ్ముకోవాలని ఆయన రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాన్ని అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 14 వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆదివారం పట్టణంలోని పిఆర్ కాలనీ, సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపంలో 2024 ఎన్నికలలో ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముఖ్య నాయకులు ఎమ్మెల్యేకి పూలమాల శాలువాలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు పలు అభ్యర్థనలను అందించారు. ముండ్లపాడు రోడ్డులోని స్మశాన వాటికను అభివృద్ధి చేసి, రక్షణ గోడ నిర్మించాలని, సగిలేరు వాగు ముంపు ప్రాంతాలలో రక్షణ గోడ ఏర్పాటు చేయాలని, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళగా గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటం తన బాధ్యత అని, ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తానన్నారు. గిద్దలూరు పట్టణ అభివృద్ధికి ఎన్డీయే కూటమి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాశీ రంగారెడ్డి, బోయిలపల్లి కిషోర్, బత్తుల వెంకటేశ్వర్లు, పట్టణ, కౌన్సిలర్లు, నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన జయప్రదం చేయండి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఏప్రిల్ 1న పర్చూరు నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమమునకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఆదివారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. పర్చూరు నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమమునకు పేదల సేవలో అనే నామకరణం జరిగినట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ కార్యక్రమం సంబంధించి జిల్లా ఇన్చార్జి మంత్రి, జిల్లా మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులతో చర్చించినట్లు ఆయన



తెలిపారు. ఏప్రిల్ ఒకటో తారీఖున ఈ కార్యక్రమం సుమారు నాలుగు గంటల పాటు జరుగుతుందని అన్నారు. మొదటగా లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ, ప్రజా వేదిక కార్యక్రమం, పొలిటికల్ మీటింగ్ చివరిగా అధికారులతో సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అధికారులకు విధుల కేటాయింపులో జిల్లా రెవెన్యూ అధికారికి సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమములను ఎటువంటి ఆటంకం లేకుండా జయప్రదం చేయాలని అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, సిపిఓ శ్రీనివాసరావు, డిపిఓ ప్రభాకర్, డ్వామా పిడి విజయలక్ష్మి, డి ఆర్ డి ఎ పి డి పద్మ, బాపట్ల డిఎల్డివో విజయలక్ష్మి, బాపట్ల, చీరాల,రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'పద్యానికి పెద్దదిక్కు చదలవాడ': నాగభైరవ ఆదినారాయణ

అద్దంకి, మేజర్‌న్యూస్ : పద్యానికి పెద్ద దిక్కు చదలవాడ లక్ష్మీనరసింహారావు అని డా నాగభైరవ ఆదినారాయణ అన్నారు. సాహితీకౌముది ఆధ్వర్యాన పుట్టంరాజు కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల విశిష్ట సాహిత్య పురస్కారం - 2025 ప్రదానోత్సవం లో చదలవాడ లక్ష్మీనరసింహారావుని ఘనంగా సన్మానించారు. డా. నాగభైరవ ఆదినారాయణ సభకు అధ్యక్షత వహించారు. చదలవాడ లక్ష్మీనరసి ంహారావు పద్య ప్రక్రియకు చేసిన సేవలను ఆదినారాయణ విశ్లేషిస్తూ, తెలుగు సాహిత్యంలో పద్యానికి పునఃప్రతిష్ఠను తెచ్చే గొప్ప కర్తవ్యాన్ని ఆయన నిర్వర్తిస్తున్నారని, పద్య రచనలో గంభీరత, శాస్త్రీయ నిష్ఠ, సౌందర్యం నిండిన రచనలతో పాటు పద్య ప్రక్రియను ప్రోత్సహించడంలో ఆయన అగ్రగామిగా నిలుస్తున్నారని, పద్యానికి పెద్ద దిక్కు చదలవాడ "



అని అన్నారు. తెలుగు పద్యసాహి త్యానికి, సంప్రదాయ పద్య ప్రక్రియకు ఉన్న గౌరవాన్ని సమాజానికి మరింత చేరువ చేయడమే కాకుండా పద్యభారతి వేదిక ద్వారా పద్యకవులను గుర్తించి, ప్రోత్సహిస్తూ, వారి కృషికి నిజమైన గుర్తింపు కలిగించేలా చదలవాడ చేస్తున్న సేవ ఎనలేనిదని ఆయన ప్రశంసించారు. ఈ సాహిత్య పురస్కారాన్ని ట్రస్ట్ తరపున పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, శైలజ దంపతులు పురస్కారద్రవ్యం కింద రూ.5,000, పట్టుబట్టలు, సన్మానపత్రం, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాహిత్య విమర్శకులు డా. యు. దేవపాలన, పోలూరి వెంకటశివరామ ప్రసాదు, శ్రీమాన్ నారాయణం బాలసుబ్రహ్మణ్యం, గాడేపల్లి దివాకర దత్తు చదలవాడ వారి రచనల్లోని శైలీ, భావసంపద, భాషా వైశిష్ట్యాన్ని గురించి విశ్లేషించి, పద్య సాహిత్యంలో ఆయన స్థానం గొప్పదని పేర్కొన్నారు. ఈ వేడుకను సాహితీకౌముది సంస్థ గౌరవాధ్యక్షుడు వారణాసి రఘురామశర్మ, కార్య దర్శి కె.వి.పోలిరెడ్డి, కడియం పాపారావు, కె. సుబ్బా రావు, నిమ్మరాజు నాగేశ్వరరావు, కొండకావూరి కుమార్, ఆర్ రాజశేఖర్, కూరపాటి రామకోటేశ్వ రరావు విజయవంతంగా నిర్వహించారు. చదలవాడ లక్ష్మీనరసింహారావుకు సాహిత్య వేత్తలు, కవులు, సాహిత్యాభిమానులు అభినందనలు తెలియజేశారు.

## అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా

బాపట్ల, మేజర్‌న్యూస్: అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని మసీదుల పేష్మామ్, మౌజన్లలకు రంజాన్ తోఫా అందించడం జరిగిందని అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం జానీ తెలిపారు .స్థానిక పాత బస్టాండ్ సెంటర్లోని అంజుమన్ మసీదు ప్రాంగణంలో ఆదివారం రంజాన్ తోఫా కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా అధ్యక్షులు రహీమ్ జానీ మాట్లాడుతూ అంజుమన్ సంస్థ పట్టణంలోని అన్ని మసీదులకు పెద్దన్న పాత్ర పోషిస్తుందన్నారు.పట్టణంలోని అన్ని మసీదులకు కావలసిన మౌలిక సదుపాయాలు అంజుమన్ సంస్థలతోనే జరుగుతుందన్నారు. నిరుపేద ముస్లింలకు విద్యా ,వైద్యం సదుపాయాలు కల్పిస్తుందన్నారు. నిరుపేద అమ్మాయిల పెళ్లిళ్లు కూడా అంజుమన్ సంస్థ సహాయం అందిస్తుంది అన్నారు . పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని 17 మసీదుల పెష్మాములకు 5000 చొప్పున మౌజన్లలకు 3000 చొప్పున రంజాన్ తోఫా అందించడం జరిగిందన్నారు గతంలో రంజాన్



తోఫా కేవలం ఐదు మసీదులకు మాత్రమే అందించే వారిని మా ఈ నూతన కమిటీ ఏర్పడిన నాటి నుండి పట్టణంలోని 17 మసీదులకు రంజాన్ తోఫా అందిస్తున్నామన్నారు ఈ ప్రక్రియ అదేవిధంగా కొనసాగిస్తామని ఆయన తెలిపారు. అనంతరం అంజుమన్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు నెల జీతంతో పాటు రంజాన్ తోఫా మరియు బట్టలు అందించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ వైస్ ప్రెసిడెంట్ బాజీవలి ,సెక్రటరీ అబ్దుల్ కరీం ,జాయింట్ సెక్రటరీ రఫీ , ట్రెజరర్ మీరా సాహెబ్ ,మెంబర్లు మౌలాలి ,ఆదం ,మజీద్ ,ఖాసిం ,సిద్దయ్య ,హనీఫ్ ,పేష్మాములు , మౌజన్లు,తదితరులు పాల్గొన్నారు.

## పులి వెంకట్రావు దశదినకర్మలో ఎమ్మెల్యే కొండయ్య



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పులి వెంకట్రావు దశదినకర్మ కార్యక్రమం ఆదివారం పాపాయిపాలెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలకొండయ్య వెంకట్రావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. మంచి నాయకుడిని కోల్పోవటం బాధాకరంగా ఉందని ఉందని ఎమ్మెల్యే అన్నారు. కుటమి నాయకులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందులో అన్నా



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో మార్కాపురం మండలం దరిమడుగు ప్రాంతంలో ఏ-వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీ నందు షంషీర్ అలీ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇఫ్తార్ విందు'లో గిద్దలూరు మాజీ ఎమ్మె ల్యే, మార్కాపురం వైస్సార్సీపీ సమన్వ యకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఉపవాస ప్రార్థనలు ఫలించి సమాజానికి మంచి జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్టేట్ ప్రెసిడెంట్‌గా తాండ్ర సాంబశివరావు

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర స్థాయి లో మాజీ సైనికులకు స్టేట్ అసోసియేషన్ కోసం జరిగిన ఎన్నికలలో పోటీ చేసిన బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు ఆయన ప్రత్యర్థి ఎన్టీఆర్ జిల్లా (విజయవాడ) అధ్యక్షులు గరిమెళ్ళ శివ నాగేశ్వర రావు పై భారీ మెజారిటీ తో గెలుపొందారు. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా అనంతపురం జిల్లా అధ్యక్షులు పి విశ్వేశ్వర రావు తన ప్రత్యర్థి కర్నూలు జిల్లా అధ్యక్షులు పేరయ్య చౌదరి పై గెలుపొందారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా రాజమండ్రి వాస్తవ్యులు ప్రముఖ న్యాయవాది డాక్టర్ సూరెడ్డి శివ కుమార్ తన ప్రత్యర్థి గిద్దలూరు సెక్రటరీ పై గెలుపొందారు. రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా పలాస అధ్యక్షులు ఐ మన్మధరావు తన ప్రత్యర్థి విశాఖపట్టణం వాస్తవ్యులు కాకి వెంకట రమణ రెడ్డి పై గెలుపొందారు.రాష్ట్ర కోశాధికారి గా విజయవాడ కు చెందిన ఉమామహేశ్వర రావు తన ప్రత్యర్థి అయిన చిత్తూరు సెక్రటరీ కలిశెట్టి సిద్దయ్య పై గెలుపొందారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో మొట్ట మొదటి సారి ప్రతిష్టాత్మకంగా పోలీసు బందోబస్తు మధ్య



ఉన్నతాధికారుల సమాక్షంలో పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించటం సంతోష దాయకం అని నూతన రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తన కమిటీ సభ్యుల తో కలిసి తెలియ జేశారు. రాష్ట్ర స్థాయిలో కమిటీ ఏర్పడుటకు తన వంతు శాయశక్తులా కృషి చేసిన అడహక్ కమిటీ అధ్యక్షులు కే గోవిందరావు కు అధ్యక్షులు తాండ్ర తో పాటు నూతన కమిటీ సభ్యులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. నూతన రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ ఈ ఎన్నికలకు సహకరించిన పోలీసు వారికి, ఏర్పాట్లు పర్యవేక్షించిన మంగళగిరి అసోసియేషన్ వారికి, ప్రతి మాజీ సైనికుని కి సరస్సు వంచి నమస్కారాలు తెలిపారు.

## కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలో మోటుమాల గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2025 2 6 విద్యాసంవత్సరానికి 6 తరగతి, ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.అరుణ తెలిపారు. ఆరవ తరగతిలో 40 సీట్లు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 40 బైపిసి గ్రూపుకు ఇంటర్ సెకండియర్‌లో 9 ఖాళీలు ఉన్నాయని వీటన్నింటికీ ఆన్లైన్లో ఏప్రిల్ 11వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రాప్ అవుట్స్, అనాధ పిల్లలకు ప్రత్యేక అవకాశాలు ఉంటాయి అన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్లో మెసేజ్ ద్వారా సమాచారం వస్తుంది అన్నారు. వివరాలకు 9490398467 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.





# కమనీయం.. శ్రీవారి రథోత్సవం

కొనకనమిట్ల, మేజర్ న్యూస్: మండలంలోని వెలుగొండ క్షేత్రములో లక్ష్మీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి( శ్రీవారు ) బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవం వైభవంగా జరిగింది. ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి ఊరేగింపుగా రథం వద్దకు చేర్చారు. ప్రధాన అర్చకులు నంద్యాల ప్రసాదాచార్యులు, కొడవటిగంటి వెంకటరమణాచార్యులు, పలువురు అర్చకులు వేదమంత్రాలుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయ దాతలైన గార్లదిన్నె రెడ్లు ఆధ్వర్యంలో ఈ ఉత్సవం నిర్వహించారు. రథచక్రాల క్రింద గుమ్మడికాయలు పెట్టి తొక్కించి ప్రారంభించారు. ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి,ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, ఉభయ దాతలు తొలుత రథాన్ని లాగి ప్రారంభించారు. గోవిందా గోవిందా అంటూ భక్తులు రథాన్ని లాగుతూ ముందుకు కదిలారు. మహిళలు పోటీపడి రదాన్ని లాగి భక్తిన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ స్థానికొమ్ము తిరుపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న కాసు: వెంకటేశ్వరరెడ్డి

## ఎమ్మెల్యే కందుల సమక్షంలో పార్టీలో చేరిన కాసు



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: మండలంలోని మెట్టువారిపల్లి గ్రామానికి చెందిన, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎన్ఆర్ఐ కాసు వెంకటేశ్వర రెడ్డి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. శనివారం రాత్రి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వెలుగొండ వెంకటేశ్వం స్వామి సన్నిధిలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారా యణరెడ్డి సమక్షంలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారు.టిడిపి పార్టీలో చేరిన కాసు వెంకటేశ్వరరెడ్డిని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ కాసు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పొదిలి, కొనకనమిట్ల మండలాల్లో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న కాసు వెంక టేశ్వరరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడం అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కోరారు. అనంతరం కాసు వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మోడీ బినామీ అదాని

## దేశంలో మతసామరస్యానికి బిజెపి తూట్లు

## ఒంగోలులో విజయవంతంగా భారత రాజ్యాంగం కనీస అవగాహనపై సదస్సు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సుప్రీంకోర్టు జడ్జిల నుండి జిల్లా జడ్జిల వరకు, రాష్ట్రపతి నుండి మున్సిపల్ కౌన్సిలర్ వరకు రాజ్యాంగంపై ప్రమాణ స్వీకారం చేసిన వారే, అధికారం చేపట్టిన వెంటనే అదే రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్, వ్యవసాయశాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాదీశ్వర రావు ధ్వజమెత్తారు. ఒంగోలులోని ఆచార్య రంగా భవన్‌లో ఆదివారం ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం కనీస అవగాహన పై సదస్సు, విద్యార్థులకు యువజనలకు రాజ్యాంగం సమాజానికి ఏమిచ్చింది అనే అంశంపై వక్తృత్వ పోటీల నిర్వహణ సమావేశం నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వడ్డే శోభనాదీశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల విధేయులమై ఉంటామని, నమ్మకంతో ఉంటామని, వ్యక్తిత్వ ధర్మాన్ని పాటిస్తానని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన వారే నేటి దేశంలో భారత రాజ్యాంగం సక్రమంగా అమలు కాకుండా మోకాలు అడ్డుతున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం చట్టం దృష్టిలో ప్రజలందరూ సమానమే అన్నారు. ఏప్రిల్ 13వ తేదీన విజయవాడలో మతసామ రస్యం కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు దేశంలోని పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్టు వివరించారు. జిల్లా నుండి పెద్ద ఎత్తున సదస్సుకు ప్రజల హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు మాట్లాడారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఓపిజిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావాలి సుధాకర్‌రావు మాట్లాడుతూ 1947లో స్వాతంత్రం వచ్చిన సమయంలో దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ భారతీయులే అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి పద్మ మాట్లాడుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా మోడీ ప్రభుత్వం దేశంలోని 12 పోర్తులు, ఆరు విమానాశ్రయాలు అదానికి కట్ట పెట్టారన్నారు. కొన్ని వేల ఎకరాలు బొగ్గు కలిగిన భూమిని ఇచ్చారన్నారు. పాకిస్తాన్ సరిహద్దులోని గుజరాత్ లో గల కచ్చి ప్రాంతంలో సోలార్ విందు ఎనర్జీ ప్రాజెక్టు కోసం లక్ష 94 వేల ఎకరాలను మోడీ గౌతమ్ అదానికి కట్ట పెట్టారన్నారు. అనంతరం రైతాంగ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసిన ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డిని అతిధుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, ఏపీ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి లలిత కుమారి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కోడూరి నాచారం తదితరులు పాల్గొన్నారు.

# మెరైన్ పోలీస్‌స్టేషన్ వాలీబాల్ పోటీలు




ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రామాయపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ సీఐ జి.శివన్నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 16 టీంలు పాల్గొన్నాయి. రెండు రోజులు జరిగిన పోటీల్లో ప్రథమ బహుమతి శ్రీ రాంపురం టీం 15 వేల రూపాయలుతోపాటు షీల్డ్ కప్, ద్వితీయ బహుమతి చాకిచర్ల చిన్నపట్టపు పాలెం టీం 12 వేలు షీల్డ్ కప్, మూడవ బహుమతి భట్టి సోమయ్యాపాలెం టీం 8 వేలు షీల్డ్, నాల్గవ బహుమతి క్రాంతి నగర్ టీం 5 వేల రూపాయలు నగదును కైవసం చేసుకున్నారు. బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డును బట్టి సోమయ్య పాలెం గ్రామానికి చెందిన రాజు నిలిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీఐ ఆర్.ఎస్ కిషోర్ కుమార్ 27 మత్స్యకార గ్రామాల నుండి సర్పంచులు, కాపులు పాల్గొన్నారు.



# చీరాల గోటి తలంబ్రాలు @ 12 ఏళ్లు

## పుష్కరకాలంగా భద్రాద్రి రాముని సేవలో చీరాల వాసులు

## శ్రీరామనవమికి చీరాల నుంచి భద్రాచలం చేరనున్న తలంబ్రాలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల కల్యాణము చూతము రారండి..శ్రీ సీతారాముల కల్యాణము చూతము రారండి'..అని శ్రీరామనవమి సమీపిస్తున్న వేళ పలకని తనువు..మురవని మనసు ఉండవేమో... అఖండ దేదీప్య కాంతులు..భక్తకోటి రామస్మరణ నడుమ వేయి పున్నముల శోభను కళ్లెదుట సాక్షాత్కరింపజేసే భద్రాద్రి రాముని కల్యాణం అద్వితీయం.. అపురూపమే. అవును సకల జగతిని నడిపే రామయ్య తండ్రి.. చల్లటి దీవేనలిచ్చే సీతమ్మ తల్లికి సేవ చేసే భాగ్యం రావడం నిజంగా పూర్వజన్మ సుకృతమే. ఇలాంటి అదృష్టాన్నే మన బాపట్ల జిల్లా చీరాల వాసులు పొందారు. ఒకటి కాదు..రెండు కాదు ఏకంగా 12 ఏళ్ల నుంచి భద్రాద్రి రామయ్య కల్యాణానికి.. గోటితో ఒలిచే తలంబ్రాలను తీర్చిదిద్దే మహా క్రతువును నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 6 శ్రీరామ నవమి రోజున భద్రాచలంలో చీరాల వాసులు సమర్పించే కళ్యాణ తలంబ్రాలపై ప్రత్యేక కథనం చూద్దాం రండి.

**తలంబ్రాలను సిద్ధం చేస్తూ....**

బాపట్ల జిల్లా చీరాలకు చెందిన శ్రీ రఘురామ భక్త సేవా సమితి ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా ఒడ్లును గోటితో ఒలిచి తాళంబ్రాలుగా సిద్ధం చేస్తున్నారు. భద్రాచలం ఆలయ అధికార అనుమతితోనే ఈ కార్యక్రమం చేపడుతున్నారు. ఇక విజయదశమి రోజున కార్యక్రమాన్ని ప్రారంభించి హోలీ పౌర్ణమి వరకు కొనసాగిస్తారు. అయితే ఈ క్రతువులో వేలాదిమంది పాల్గొని తమ స్వహస్తాలతో కళ్యాణ తలంబ్రాలను వొలుస్తారు. గత మూడేళ్ల నుంచి దేశ విదేశాలలో ఉన్న తెలుగు వారు కూడా చీరాల నుంచి కొరియర్ల ద్వారా తలంబ్రాలు ఒడ్లను పొంది సిద్ధం చేస్తున్నారు. అయితే వడ్లు ఒలచి బియ్యంగా మార్చి..అందులో పసుపు, సుగంధ ద్రవ్యాలను కలిపి వాటిని చీరాల వాసులే తాళంబ్రాలుగా మార్చడం విశేషం. ఇక సిద్ధం చేసిన తాళంబ్రాలను మూటలుగా కట్టి శ్రీరామనవమికి మూడురోజులు ముందుగా భద్రాచలానికి తీసుకువెళ్తారు.

**నిజంగా పూర్వజన్మ సుకృతం**
**- పొత్తూరి రఘురామ్, నిర్వాహకులు**

రామయ్య తండ్రి శిరస్సుపై జాలువారే కళ్యాణ తలంబ్రాలు తమ చేతులతో సిద్ధం చేయడం నిజంగా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాం. 12 ఏళ్లగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో చీరాల ప్రజలతో పాటు విదేశాలలో ఉండే తెలుగు ప్రజలు కూడా తలంబ్రాలు ఒలిచే కార్యక్రమంలో పాల్గొనడం మాకెంతో సంతోషంగా ఉంది.



**మా అదృష్టం - మాధవి, విజయలక్ష్మి, మహిళా భక్తురాలు, చీరాల**

గోటితో కోటి తలంబ్రాలు కార్యక్రమంలో భాగస్వాములవడం నా అదృష్టంగా భావిస్తున్నా, రఘు రాముని సేవలో తరిస్తే పుణ్యం చేకూరుతుంది. ఇక్కడ చేపడుతున్న కార్యక్రమం చూసి నేను మూడేళ్లగా నేను పాల్గొంటున్నాను. ఇది నేను ఎన్నటికీ మరువలేని మహా ఘట్టం.చాలా మందికి దక్కని అవకాశం నాకు రావడం సంతోషంగా ఉంది. మా కుటుంబ సభ్యులు అందరం పాల్గొంటున్నాం. ఈ అదృష్టన్ని జీవితంలో నేను ఎన్నటికీ మరువలేను.









## ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

కనిగిరి, మేజర్‌న్యూస్: జననీ చారిటబుల్ ట్రస్ట్, శం కర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత నేత్ర వైద్య శిబిరంలో డాక్టర్లు ఆకాంక్ష, అపర్ణలు కంటి పరీక్షలు చేసి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంకు 328 మంది హాజరుకాగా కంటి ఆపరేషన్ కు గాను 180 మంది ఎంపికయ్యారు.కంటి వైద్య శిబిరంకు వచ్చిన వారికి కంటి చూపు పరీక్షలు, బీపీ, సుగర్ పరీక్షలు శంకర కంటి ఆసుపత్రి పారా మెడికల్ స్టాఫ్ చేశారు.కంటి ఆపరేషన్లకు ఎంపికైన వీరిని పెద కాకాని శంకర కంటి ఆసుపత్రికి 23న 43 మంది, 25న 73 మంది, 27న 64 మందిని విడతల వారీగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో తరలించనున్నారు. ఈ కార్యక్రమ ంలో లంటీర్లుగా నాయకులు,తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి: మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. పట్టణంలోని 14, 19వ వార్డులలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.28 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లను మున్సిపల్ చైర్మన్ ఆదివారం పరిశీలించారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం లేని చోట్ల వాటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో పట్టణ ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడతామన్నారు.

## పూర్వ విద్యార్థుల సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల బోర్డు మున్సిపల్ హై స్కూల్ పూర్వ విద్యార్థిని విద్యార్థుల కార్యవర్గ శాశ్వత కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో కార్యదర్శి కొలగాని సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. 75,76 సంవత్సరముల వార్షికోత్సవం 13.04.2025న జరగనున్న నేపథ్యంలో పనుల నిమిత్తం నియమించిన కమిటీ వారిని పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి సమావేశం 29.03.2025 న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షులు పర్వత రెడ్డి భాస్కరరావు, తులసి సాయిదాసు, కే సితారాం కుమార్, డాక్టర్ పిసి సాయిబాబు, ఎస్ బి వి తిలక్, పీవీ కృష్ణయ్య, గంటా శంకర్రావు, బిందా బాబు, కత్తి శ్రీనివాసరావు, బెండపూడి శ్రీరామచంద్రమూర్తి, చిలకమర్తి శ్రీరామ శర్మ, పేరం వెంకటేశ్వర్లు, తుళ్లూరి రాంప్రసాద్, తాడికొండ న్యూటన్, ప్రస్తుతం మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు నేత శ్రీధర్ కన్నుమూత



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ ఒక బలమైన నాయకుడిని కోల్పోయింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు జే. బీ. శ్రీధర్ బాపట్లలో హఠాన్మరణం చెందారు. ఐదు దశాబ్దాల పాటు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలే ఊపిరిగా జీవన ప్రస్థానాన్ని కొనసాగించిన ఆయన పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో ఒక ప్రధాన భూమిక పోషిస్తూ వచ్చారు.. ఆయన మృతి పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. పార్టీ కార్యకర్తలు నాయకులు విప్లవ జోహార్లు అర్పించారు. .ఒంట్లో ఓపిక లేదు.. ఆరోగ్యం సహకరించని పరిస్థితి. అంతటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఎర్రజెండాని వదల్లేదు. పీడిత తాడిత జనావళి కోసం తన జీవితాన్నే అంకితం చేసిన కమ్యూనిస్టు యోధుడు బేబీ శ్రీధర్. సంతమాగులూరు మండలం ఏల్చూరులో జన్మించిన జే.బీ. శ్రీధర్ బాల్యం నుండే భారత కమ్యూనిస్టు పార్టీలో గడుపుతూ వచ్చారు. ఉద్యమాల గడ్డ వినుకొండలో కమ్యూనిస్టు యోధుడు పులుపుల శివయ్య స్ఫూర్తితో అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారు. విద్యావంతుల కుటుంబం నుండి వచ్చిన శ్రీధర్ తల్లిదండ్రులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించేవారు. కుటుంబ సభ్యుల సంపూర్ణ సహకారంతో శ్రీధర్ ఆ పార్టీలో మరింత రాణించేందుకు దోహద పడింది. పార్టీ కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తూ ప్రజాతంత్ర ఉద్యమాల్లో ఒక బలమైన నాయకుడిగా ఎదిగారు. బాపట్ల జిల్లా ఆవిర్భవించిన తర్వాత ఈ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమించారు శ్రీధర్. పేద ప్రజల పక్షాన బాపట్ల ప్రాంతంలో జరిగిన ఎన్నో ప్రజా పోరాటాలకు నాయకత్వం వహిస్తూ ఒక బలమైన నేతగా ఎదిగారు ఆయన. బతికినంత కాలం కమ్యూనిస్టు గానే ఉండాలన్న బలమైన కోరికతో ఆ ఉద్యమాల్లోనే గడిపారు ఆయన పార్టీ కార్యక్రమాల నిర్వహణ తన భుజస్కంధాలపై వేసుకొని చివరి శ్వాస వరకు ఆ పార్టీలోనే గడిపారు శ్రీధర్. రెండు దశాబ్దాలకు పైగా బాపట్ల ప్రాంతంలో 'కమ్యూనిస్టు శ్రీధర్' గా పోరాటాల సంపుటిలో తన పేరును చిరస్మరణీయం చేసుకున్నారు ఆయన. శ్రీధర్ మృతి పట్ల సిపిఐ రాష్ట్ర సమితి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు విల్సన్, పార్టీ సీనియర్ నాయకులు జంగాల అజయ్ కుమార్, జిల్లా సిపిఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి,సిపిఎం నాయకులు రమాదేవి, గంగయ్య,నూతలపాటి కోటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మేకల ప్రసాద్, బాపట్ల ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు, వైసిపి నాయకులు గవిని కృష్ణమూర్తి, కాగిత సుధీర్ బాబు, జోగి రాజా, కొక్కిలిగడ్డ చెంచయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు, పలు పార్టీల నాయకులు పుర ప్రముఖులు జెబీ శ్రీధర్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతా మూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి హారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం అధ్వర్యంలో దాతల సహకారంతో ఇఓ నరసింహాబాబు, సిబ్బంది భక్తులకు భోజనవితరణ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవ స్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహా బాబు, ప్రముఖ నాయకులు ముడుమాల నారాయణరెడ్డి, జిలకర నారాయణమూర్తి, బండ్ల నారా యణ (పామూరు), దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే పోలీసుల పల్లె నిద్ర: సిఐ ఖాజావలి



కనిగిరి, మేజర్‌న్యూస్ : నేరాల నియంత్రణకే పోలీసులు పల్లె నిద్రలు చేస్తున్నారని కనిగిరి సీఐ ఖాజావలి అన్నారు. శనివారం రాత్రి కనిగిరి మండల పరిధిలోని ఎరువారిపల్లి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీలు, డెబిట్‌కార్డుల నెంబర్లు చెప్పవద్దన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమ శిక్షణతో చదువుకోవాలని సూచించారు.బాల్య వివాహల నిషేధ చట్టం తో పాటు పలు చట్టాలపై అవగాహన కలిగించారు. అలాగే బంగారు బాల్యం గ్రామ కమిటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఎస్సి, ఎస్టి కాలనీలలో బడి మానేసిన పిల్లల తల్లిదండ్రులతో రాత్రి బంగారు బాల్యం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామస్తులు పిల్లలకు ఆధార్ కార్డు లేవని పుట్టిన తేదీల సర్టిఫికెట్లు లేవని సిఐ కు తెలపగా వెంటనే స్పందించిన సీఐ ఖాజావలి పిల్లలకు ఎలాంటి సర్టిఫికెట్లు అవసరమైన నేను బాధ్యత తీసుకుంటానని, పిల్లలకు ఎవరెవరికి ఏం అవసరమో లిస్ట్ తయారు చేయాలని సమావేశానికి హాజరైన అంగనవాడి టీచర్ కు తెలిపారు. అలాగే ఎస్టీ కాలనీలో ఒక పొదుపు సంఘాన్ని ఏర్పాటు చేయడానికి మహిళలతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసులతో పాటు, గ్రామ సర్పంచ్ దమ్ము వెంకటయ్య, మేడం రమణారెడ్డి టీచర్, రిటైర్డ్ మండల విద్యాధికారి నాగిరెడ్డి, టిడిపి నాయకులు బీజ్జం వేంకటేశ్వరరెడ్డి, మేడం ఏరికల రెడ్డి, ఏనుబారి ప్రభాకర్, బంగారు బాల్యం కమిటి సభ్యులు వెలుగు వి‌ఈఓ వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, కుమారి, దేవమ్మ, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, గుడ్ హెల్ప్ ప్రతినిధులు, ధనరాజు, శివ, గ్రామస్థులు పాల్గొన్నారు.



## భగత్‌సింగ్ స్ఫూర్తితో దోపిడీ లేని సమాజం కోసం యువత పోరాడాలి

దర్శి, మేజర్‌న్యూస్: భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత దోపిడి లేని సమాజం కోసం పోరాడాలని దేశమాత దాస్య శృంఖలాలను తెంచేందుకు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన సర్దార్ భగత్ సింగ్ జీవితాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవి పిచ్చయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దర్శిలోని ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్ నందు భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా వాకర్స్ దగ్గర సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాలను సాధించేందుకు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ నాయకులు సందు వెంకటేశ్వరరావు, వాకర్స్ డాక్టర్ కోటిరెడ్డి, పాపసానీ రాజకీయశవరెడ్డి, ధనిరెడ్డి, వెంకట్ రెడ్డి, వాకా పూర్ణచంద్రారెడ్డి, బెలూన్ సుబ్బారెడ్డి, రంగారావు, శీను, దిడ్ల రమేష్, అంకయ్య, బేత శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి సిసి కెమెరా శ్రీరామరక్ష - ఎస్ఐ మురళి



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో ఇండ్లకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఏర్పాటు చెసు కున్నట్లు అయితే దొంగతనాలు జరగవు అని సిసి కెమెరా ఇంటికి శ్రీరామరక్ష అని దర్శి ఎస్ఐ మురళీ అన్నారు. పట్టణం, గ్రామాలలో ముఖ్యమైన ప్రదేశాలులో దాతలు సహాయం తో కెమెరాలు ఏర్పటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. యువత మత్తు పదార్దాలకు అలవాటు పడి జీవితా లను నాశనం చేసుకోవద్దన్నారు. శ్రద్దగా చదివి కన్న తల్లిదండ్రులు కలలను నెరవేర్చాలని కోరారు. యువ త బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని, బెట్టింగ్ యాప్‌లతో ఎందరో జీవితాలను నాశనం చేసుకున్నా రని అన్నారు. వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్ఐ మురళీ ప్రజలకు సూచించారు.

## కెజిబివిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ: ప్రిన్సిపాల్ రేష్మ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని కస్తూర్భాగాంధీ విద్యాలయం నందు 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి 6వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీ గ్రూపునందు ప్రవేశాలకు అదేవిధంగా 7, 8, 9,10 తరగతులు, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంకు బైపీసీ గ్రూపులో మిగిలివున్న సీట్ల భర్తీ కోసం ఈనెల 19వతేదీ నుండి ఏప్రిల్ 11వతేది వరకు బాలికల నుండి దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా స్వీకరిస్తున్నట్లు కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మా తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కెజిబివి నందు అర్హత కలిగిన ప్రతి విద్యార్థిని ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ముందుగా దరఖాస్తు చేసుకుని అర్హత కలిగిన వారి దరఖాస్తులు పరిగణనలోకి తీసుకుంటామని అదేవిధంగా కెజిబివి నందు విద్యార్థినులకు సురక్షితంగా ఉంటున్నట్లు నాణ్యమైన విద్యాబోధన,ప్రభుత్వ మెనూ ప్రకారం రుచికరమైన భోజనవసతి ఇతర అన్ని వసతులు కల్పించనున్నట్లు విద్యార్థినులు కెజిబివి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రేష్మ తెలిపారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం జరుగుతుందని మండల తహశీల్దార్ టి.శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆయన తెలిపారు.



## స్వాతంత్రం పోరాట సమరయోధుడు భగత్‌సింగ్

మద్దిపూడి, మేజర్‌న్యూస్: స్వాతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్ అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం పాదిలి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను ముందుకు సాగించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రమణారెడ్డి, పట్టణ అధ్యక్షులు యుద్ధం మహేష్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్బాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో షేక్ రఫీ, గుంటూరి నాగరాజులు భారతీయ జనతా పార్టీలో చేరారు. వారిని బెల్లంకొండ విజయలక్ష్మి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## అంజుమన్ కమిటీ అధ్యక్షునిగా షేక్ అహ్మద్ ఎన్నిక



కనిగిరి, మేజర్‌న్యూస్: అంజుమన్ కమిటీ అధ్యక్షునిగా పట్టణ టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అహ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక షాదీఖానాలో అంజుమన్ కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. అంజుమన్ కమిటీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన షేక్ అహ్మద్‌ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మినేని వెంకటరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు సిహెచ్.తిరుపాలు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బుల్లా బాలబాబు, మైనారిటీ సెల్ నాయకులు గుడిపాటి ఖాదర్, రోషన్ సంధానిలు అహ్మద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శాఖ గ్రంథాలయంలో 'చదవడం నాకిష్టం'

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవటం నాకిష్టం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని తమకు ఇష్టమైన పత్రికలు, పుస్తకాలు చదువుకొని సంతోషించినట్లు గ్రంథాలయ నిర్వాహకులు వర్ధన్ రాజు తెలిపారు. టంగుటూరు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయం సేవలను ఉపయోగించుకోవాలని వర్ధన్ రాజు తెలిపారు.



# పంచాయతీలలో 902 పనులకు రూ.25.69 కోట్లు మంజూరు

### బీటీ రోడ్లు 128 పనులు రూ.11.67 పనులు పూర్తి

### మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు


చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో 902 పనులకు 25 కోట్ల 69 లక్షల రూ.8వేలు మంజూరు చేయడం జరిగిందని, బీటీ రోడ్లు 128 పనులు 11 కోట్ల 67 లక్షల 60 వేల రూపాయలు మండల పరిషత్ నిధులతో పనులు పూర్తి చేయడం జరిగిందని ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన ఎంపీడీవో కె.రాఘవేంద్ర ఆధ్వర్యంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పంచాయతీల లో కోటి 86లక్షలతో విద్యుత్ సమస్యలు 90శాతం పూర్తి అయ్యాయన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు అర్జీలు ఇస్తే మంజూరు చేస్తామన్నారు. ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులతో మండలంలోని సమస్యలు విన్నవించుకుంటే సమస్యలను పరిష్కరించే విధంగా సహకరించాలని అధికారులకు ఎంపీపీ సూచించారు. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన వైద్య ఆరోగ్యశాఖ,



ఎక్సైజ్ శాఖ, వెలుగు శాఖల పట్ల అసహనం వ్యక్తం చేశారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, విద్యుత్‌శాఖ, విద్యాశాఖ, వ్యవసాయం గృహ నిర్మాణ శాఖ, ఎన్ఎస్పి, పశుసంవర్ధక శాఖ, ఐసిడిఎస్, ఉపాధి హామీ పథకం, పరిశ్రమల శాఖ అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు, మండల పరిషత్ కార్యాలయ ఏవో వి శ్రీనివాసరావు, జూ. అసిస్టెంట్ జయ ప్రకాష్ (జె.పి), తదితరులు పాల్గొన్నారు.

## విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సర ఉగాది పురస్కారాలు: డాక్టర్ మద్దాళి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక చీమకుర్తి శిద్దా వారి వీధి లోని నగరేశ్వర స్వామి ఆలయములో ఉగాది దిని పురస్కరించుకొని అర్చక స్వాములకు ఉగాది పురస్కారాలను డా. మద్దాళి మాధవరావు అందజేశారు. శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీఅభయ సేవా ఫౌండేషన్ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాలి మాధవరావు గారి ఆధ్వర్యంలో చీమకుర్తి ఆలయ అర్చక స్వాములు అందరికీ ఘనంగా సత్కరించి దృశ్యాలువా పంచాంగం స్వీట్ బాక్సు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మద్దాళి మాట్లాడుతూ శ్రీరాముడి చేతిలో బాణం లాగా పురోహితులు చేతిలో ఈ పంచాంగం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ప్రజలందరికీ కూడా మంచి చెడులను సక్రమమైన మార్గంలో నడిపించడానికి ఈ పంచాంగం ఉపయోగపడుతుంది మేలు చేస్తుందన్నారు. బ్రాహ్మణులంతా ఏకమై మన బ్రాహ్మణ జాతి ఐకమత్యంగా ఉండి వారి పురోగమనానికి బాటలు వేసుకోవాలని గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు



నిత్యం అన్న సూక్తి పాటించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ యాజమాన్యం అర్చకులు పురోహితులందరు కూడా పాల్గొన్నారు.

డాక్టర్ మద్దాళి మాధవరావు, అల్లూరి రామకృష్ణ శర్మ, ఇలపావులూరి శేషగిరిధర శర్మ, ఐ శ్రీకర శర్మ వేద విద్యార్థి సురేష్ కుమార్ రుద్రవరం, అనిల్ ఒంగోలు దేవి హేమంతాచార్యులు దేవి శ్యాంకుమార్ ఆచార్యులు చింతలపూడి ప్రసన్న శర్మ, సి వి ఎన్ వి ప్రసాద్, అల్లూరి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ కమ్యూనిటీ హాలు పునఃప్రారంభం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రైల్వే స్టేషన్ వద్ద గల రోటరీ క్లబ్ పునః ప్రారంభం ఆదివారం జరిగింది. ఇది రోటరీ క్లబ్, ప్రొబస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో క్లబ్ ప్రతినిధుల సహకారంతో రోటరీ కమ్యూనిటీ హాలు మరమ్మత్తుల అనంతరం రోటరీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, నిరతాన్నదాత గొల్లపూడి సీతారాం ప్రారంభించారు. ఈ సందర్భంగా రోటరీ పూర్వపు అధ్యక్షులు కె.శివరామకృష్ణ మరమ్మత్తులకు సహకరించిన రోటరీ, ప్రొబస్ క్లబ్, ఇంకొల్లు రోటరీ క్లబ్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రొబస్ క్లబ్ నెలవారీ సమావేశంలో పేరాల ఏఆర్ఎం హైస్కూలు ఉపాధ్యాయులు, కవి, రచయిత మంత్రి కృష్ణమోహన్ 'వచన కవిత్వంలో రైతు జీవితం' అనే అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రొబస్ క్లబ్ అధ్యక్షులు ఆవుల పున్నయ్య, ఉపాధ్యక్షులు బుద్ది సుబ్బరామయ్య, విశ్రాంత ప్రిన్సిపాల్, అనాధ వృద్ధాశ్రమాలయ కన్వీనర్ డా. సత్రం మల్లేశ్వరరావు, బండ్ల బాపయ్య విద్యా సంస్థల కమిటీ కరస్పాండెంట్ చల్లా వాసుదేవరావు, వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ ప్రిన్సిపాల్ డా.పి.రవికుమార్, ప్రత్తి వెంకట సుబ్బారావు, నున్నా నాగేంద్రరావు, కొసనం నాగమాంబ, వలేటి సుబ్బారావు, కోడూరి రంగనాయకులు, రోటరీ, ప్రొబస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో స్వాతంత్ర్య ఉద్యమకారుల వర్ధంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం చదవటం మాకిష్టం కార్యక్రమం, అమరుల త్యాగాలకు గుర్తుగా షాహిద్ దివాస్ సందర్భంగా భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపగ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాసకులు జాలాది మోహన్ మాట్లాడారు. తదుపరి చదవటం మాకిష్టం కార్యక్రమంలో పిల్లలతో పుస్తక పఠనం చేయించడం జరిగింది. అనంతరం పిల్లలతో



నీతి కథలు సొంతంగా చెప్పించటం, చదివించడం జరిగింది. చివరగా పిల్లలకు డ్రాయింగ్ క్రాయన్స్ బహుమతిగా మోహన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, పి.ఇమ్మానుయేలు, యస్.అనిల్ బాబు, పి.దయామణి, లక్ష్మి పాఠకులు, పిల్లలు పాల్గొన్నారు.



## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సిబ్బంది చొరవ చూపాలి: తహశీల్దార్

కనిగిరి, మేజర్‌న్యూస్: రెవెన్యూసమస్యల పరిష్కారానికి సిబ్బంది చొరవ చూపాలని తహశీల్దార్ ఏ.రవి శంకర్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్‌లో రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలను 3 రోజులలో త్వరితగతిన విచారించి పరిష్కరించాలని సూచించారు. పరిష్కరించలేని అర్జీలకు గల కారణాలు అర్జీదారులకు ఎండార్స్మెంట్ ద్వారా తెలియజేయాలని వీఆర్వోలను ఆదేశించారు. సమావేశంలో వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏబీవీపీ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



మార్టూరు, మేజర్‌న్యూస్: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ మార్టూరు కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు భారీగా మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. మార్టూరులోని దుర్గా మల్లేశ్వరస్వామి కళ్యాణ మండపంలో శ్రీనివాస కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణానికి వేలాది సంఖ్యలో భక్తులు భారీగా హాజరయ్యారు. వేసవిలో భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఏబీవీపీ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మార్టూరు అధ్యక్షులు నల్లపనేని వెంకట రామారావు, ఉపాధ్యక్షులు ఆత్మకూరి రామచంద్రరావు, కొల్లా శ్రీనివాసరావు, జిల్లా సభ్యులు ఎం.అంకయ్య, సత్తిబాబు, తగెడ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏల్చూరులో ఉచిత వైద్య శిబిరం

సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామంలో నరసరావుపేటకు చెందిన ఏషియన్ హాస్పిటల్ వారు ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య పరిశ్రమ నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు గంగాధర్‌రెడ్డి డాక్టర్ వంశీనాథరెడ్డి పాల్గొని పరీక్షలు నిర్వహించారు సుమారు 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు.

## రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

చీమకుర్తి, మేజర్‌న్యూస్:మండలంలోని గ్రామాల్లో రైతులు పండించిన కందులు. రూ.7550, శనగలు. రూ.5650, వరి సాధారణ రకం క్వింటా రూ 2300, గ్రేడ్ ఏ రకం రూ 2320 పంటలను ప్రభుత్వం మద్దతు ధరలకు కొనుగోలు చేస్తుందని తెలియపరిచారు. మద్దతు ధరలకు అమ్మలను కొనే రైతులు తమ వివరాలను గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకొని మండలానికి కేటాయించిన కేంద్రాల్లో విక్రయించవచ్చని మరియు కొనుగోలు చేసిన వెంటనే డబ్బులు కూడా వారి ఖాతాకి జమ చేస్తుందని మండల వ్యవసాయ అధి కారి డి.వి.భాస్కర్ తెలిపారు.

## గ్రంథాలయంలో చదవడం మాకు ఇష్టం కార్యక్రమం

సంతమాగులూరు మేజర్ న్యూస్: సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో చదవడం నాకు ఇష్టం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథ పాలకులు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో 22 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు



## బియ్యం కార్డుకు ఆధార్ ఈకెవైసిని వెంటనే పూర్తి చేసుకోవాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: బియ్యం కార్డుకు ఆధార్ ఈకెవైసి ప్రక్రియను వెంటనే పూర్తి చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ తెలియజేశారు. జిల్లాలో మొత్తం 6,61,206 బియ్యం కార్డులు ఉండగా వాటికి గాను 19,37,977 మంది సభ్యులు ఉన్నారు. ఇప్పటి వరకు 17,31, 913 మందికి మాత్రమే ఈకెవైసి పూర్తిచేయడం జరిగింది. ఇంకా 2,06,064 మంది ఈకెవైసి ప్రక్రియ పూర్తి చేసుకోవాల్సి ఉంది. బియ్యం కార్డుదారులు తప్పని సరిగా కార్డుకు ఆధార్ ఈకెవైసిని అనుసంధానం చేసుకోవాలని సూచించారు. రేషన్ దుకాణాలు తెరిచి ఉన్నాయని ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఇపిడిఎస్ విధానం ఉన్నందున వేరే ప్రాంతంలో ఉన్న పౌరులు కూడా వారి రేషన్‌కార్డు నంబరు ఉపయోగించి ఇ-కెవైసి నమోదు చేసుకునేందుకు వీలుందని తెలిపారు.

## శ్రీలక్ష్మీ అమ్మవారి జాతర మహోత్సవం

దర్శి, మేజర్‌న్యూస్: అడిగొప్పలలో శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి జాతర మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది దర్శి పట్టణంకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కట్టెకోట హరీష్ ఆధ్వర్యంలో అడిగొప్పల శ్రీలక్ష్మి అమ్మవారి ఆలయానికి దర్శి ప్రాంత ప్రజల సహకారంతో భారీ విరాళం అందించారు. 46క్వింటాళ్ల బియ్యం, 6 క్వింటాళ్ల కందిపప్పును ఆలయ ఈవో సైదా భాయ్‌కి అందించారు. కట్టెకోట హరీష్ సహకారంతో అమ్మవారిని, ఆలయాన్ని పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. గత కొన్ని సంవత్సరాలుగా అడిగొప్పల శ్రీ లక్ష్మీ అమ్మవారి అలంకరణకు ప్రతి ఆదివారం కావలసినటువంటి పూలను, పూలమాలలను హరీష్ అందిస్తున్నారు. తిరునాళ్ల సందర్భంగా కావలసిన పూల మాలలను అందించి, అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలిసి పొంగళ్లను పెట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ కమిషనర్ మహేశ్వర రావు, యాతం రమణారెడ్డి, నక్క పెద్ద రంగా, ముక్కు చిన్నపరెడ్డి, ఇస్తర్లమూడి చెన్నారెడ్డి, ఉల్లి గురవార్జునలు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మవారి సేవా సంఘం సేవలు విస్తృతం చేయాలి

**విద్య, వైద్యం, ఉపాధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలి – కమ్మవారి చరిత్రను భావితరాలకు తెలియజేయాలి**

**తెలుగు రాష్ట్రాల కమ్మ ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో పలు ఏకగ్రీవ తీర్మానాలు**







ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలులోని వి.కె.బి రెసిడెన్సీలో ఉభయ తెలుగు రాష్ట్రాల కమ్మ ప్రతినిధుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరి సత్యనారాయణ, హైదరాబాద్ గన్ని భాస్కరరావు, తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరాం, రాజమండ్రి జీవీ రాయుడు, గుంటూరు కొత్తపల్లి రమేష్ చంద్ర, గుంటూరు జస్టిస్ చల్లా కొండయ్య, సామినేని కోటేశ్వరరావు, అక్కిన ముని కోటేశ్వరరావు, టిటిడి బోర్డు సభ్యులు గుమ్మడి రామకృష్ణ, విజయవాడ మండలపు జగదీష్, హైదరాబాద్ కనకమెడల కళ్యాణ్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా మండవ రమ వ్యవహరించారు. ఈ సమావేశంలో రాష్ట్రస్థాయిలో అన్నీ జిల్లాల ప్రతినిధులకు ప్రాతినిధ్యం ఉండేలా కమ్మవారి సేవా సమాఖ్య, ఏపి అనే సంస్థను వివిధ సంఘాల పెద్దలతో ఏర్పాటుచేసి భవిష్యత్తులో కమ్మవారి అభ్యున్నతికై చేపట్టవల్సిన కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు.

**ఏకగ్రీవ తీర్మానాలు...**

1.విద్య, వైద్యం, ఉపాధి కార్యక్రమాలపై విస్తృత దృషి సారించి కమ్మవారిలో ఆర్ధికంగా వెనుబడిన, గ్రామీణ ప్రాంతంలో విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య,వసతి ఉచితంగా అందజేయడం, రాష్ట్ర, కేంద్ర సర్వీస్ కమీషన్ ఇతర పోటీల పరీక్షలకు ఉచిత వసతి కల్పించి కోచింగ్ ఇప్పించుట.

2.ఆర్థికంగా వెనుబడి వైద్యం చేయించు కోలేని నిరుపేదలకు వైద్య సహాయం, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించడం, మెరుగైన వైద్య సదుపాయాలు, వైద్య పరీక్షలు అందించడం.

3.నిరుద్యోగ యువతీ యువకులకు వృత్తి నైపుణ్యం పెంచేందుకు నిపుణులతో శిక్షణ ఇప్పించడం, వారికి ఉద్యోగం కల్పించుటలో సహాయం చేయటం, అర్హులైన వారికి స్వయం ఉపాధికల్పించడం.

4.కమ్మవారి చరిత్ర, కమ్మ ప్రముఖుల చారిత్ర గ్రంధాలు సేకరించి భావితరాలకు తెలియచేసేలా లైబ్రరీ, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయటం.

5.కమ్మవారి అభ్యున్నతిని ప్రతిబింబించేలా "రాష్ట్ర రాజధాని ప్రాంతంలో "కమ్మభవన్" నిర్మించి పైన తెలియజేసిన కార్యక్రమాల నిర్వహణ, అక్కడి నుండి పర్యవేక్షించుటం, కోచింగ్ సంస్థ మరియు వసతి కల్పించటం, లైబ్రరీ మరియు డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయటం, సమావేశ మందిరం నిర్మించటం మొదలైనవి ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

6. రాష్ట్రస్థాయి మరియు జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ అందించే వీలుగా వారికి స్పాన్సర్షి ఏర్పాటు చేయటం.

7.కాకతీయ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ప్రస్తుతం నిర్వహిస్తున్న బాల, బాలికల వసతి గృహాల సంఖ్య 12 నుండి 100కు పెంచటం.

8.గ్రామీణ ప్రాంతాల్లో తమ సంతానానికి దూరంగా, ఒంటరిగా నివాసం ఉంటున్న వృద్ధులకు సామూహిక భోజన వసతి కల్పించే "కమ్యూనిటీ కిచెన్" లు ఏర్పాటు చేయటం.

9.దేశ, విదేశాల్లో ఉంటున్న కమ్మ ప్రముఖులను ఒక తాటి పైకి తెచ్చి కమ్మ సమాజానికి గౌరవం, బలం చేకూర్చే విధంగా "కమ్మ మహా సభ" నిర్వహించటం.

10.విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, విశాఖపట్నం, విజయనగరం, తిరుపతి, కర్నూలు, అనంతపూర్, ఏలూరు, ద్వారకా తిరుమల, శ్రీకాకుళం, కాకినాడ, మండపేట, రామచంద్రాపురం, తణుకు, గుడివాడ, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, తెనాలి, వినుకొండ, బాపట్ల, కాణిపాకం, గుత్తి, గుంతకల్, నంద్యాల, కడప మొద లైన ప్రాంతాల నుండి తెలంగాణాలో హైదరాబాద్, ఖమ్మం, భద్రాచలం మరియు కొత్తగూడెం నుండి కమ్మ ప్రతినిధులు, కమ్మ సమాజంలో పెద్దలు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం: ఎస్పీ

**– ముస్లీం పోలీసు సిబ్బందికి ఇఫ్తార్ విందు –**



ఒంగోలు, మేజర్‌న్యూస్: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రంజాన్ ఉపవాసాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు కల్యాణ మండపంలో ఆదివారం ముస్లిం పోలీసు సిబ్బందికి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హాజరై ఇఫ్తార్ విందును స్వీకరించారు. మౌజన్ ఎస్.కె అబ్దుల్లా ప్రార్థన చేయించి, అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. ఎస్పీ మాట్లాడుతూ ఇఫ్తార్ విందు మత సామరస్యాన్ని చాటిందని, ఈ విందులో ముస్లిం పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు ఇతర పోలీసు అధికారులు సైతం పాల్గొన్నారన్నారు. ముస్లిం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొనటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఉపవాసాలు ఉండే ముస్లింలు వేసవి కాలంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలు అన్ని పండుగలను ప్రశాంత వాతావరణంలో కలిసి మెలిసి ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస రావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఆర్‌ఐలు సీతారామిరెడ్డి, రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.





## ఆగస్టులో ఒంగోలులో సిపిఐ రాష్ట్ర మహాసభలు

**జిల్లాలో సిపిఐది ప్రజల పక్షాన వీరోచిత పోరాటాల చరిత్ర**

**మీడియాతో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పోరాటాల పురిటి గడ్డ ప్రకాశం జిల్లా ఒంగోలులో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు ఆగస్టులో నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ వంద సంవత్సరాల ఉద్యమ చరిత్ర గలిగిన సిపిఐ రాష్ట్ర మహాసభల నిర్వహణకు ఒంగోలు సిద్ధమవుతుందన్నారు. జిల్లాలోని కమ్యూనిస్టు పార్టీ నాయకులు, పూర్వపు కార్యకర్తలు, సిపిఐ ఉద్యమ అభిమానులు, అందర్నీ కలుపుకొని త్వరలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ హాజరవుతారని




తెలిపారు. మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, డి. శ్రీనివాస్, అందె నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు గంగమ్మతల్లి దేవస్థానం వార్షికోత్సవ వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలోని డిజిపేట రహదారి వెళ్లేమార్గంలో కెజిబివి విద్యాలయం సమీపంలో గల శ్రీగంగమ్మ తల్లి దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 8గంటలకు దేవాలయ తోరణం అలంకరణ, ఉభయ దాతల యాగశాల ప్రవేశం చేసిన అనంతరం గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షాకంకణధారణ అంకురార్పణ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



అదేవిధంగా 10గంటలకు అఖండజ్యోతి ప్రజ్వలన, పంచామృత కళపణము, హెూమకలాపము తదుపరి పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి భక్తులకు మహామంత్ర పుష్పములు తీర్థప్రసాదాలు అందజేయనున్నట్లు తెలిపారు. కావున మండల పరిసర గ్రామాల ప్రజలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని గంగమ్మతల్లిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించి విజయవంతం చేయాలని గంగమ్మతల్లి దేవస్థానం కమిటీ నిర్వాహకులు తెలిపారు.



## విప్లవ వీర కిశోరం భగత్ సింగ్

బాపట్ల, మేజర్‌న్యూస్: భగత్ సింగ్ పిన్న వయసు లోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసి అమరుడ య్యారు అని కొనియాడారు బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విన్నవయసులోనే దేశం కోసం ప్రాణ త్యాగం చేసి అమరుడయ్యారు భగత్ సింగ్. చిరునవ్వుతో ఉరికంబం ఎక్కారు.ఆయన భారతీయ పౌరుషానికి ప్రతీక. ప్రజలలో తిరుగుబాటు స్పృహను కలిగించారు. ఆయన రుణం భారతదేశం ఎన్నటికీ తీర్చుకోలేనిది. విప్లవ మార్గాన్ని ఎంచుకొని, అలు పెరగని పోరాటం చేశారు. ఆయన దేశభక్తి అజరామరమైనది. ఆయన సమసమాజాన్ని కాంక్షించారు. మత ప్రమేయం లేని దేశం కోసం కలలు కన్నారు. ఆయన ఆలోచనల నుండి మనమంతా ప్రేరణ పొందాలి. భారత దేశ బంగారు భవిష్యత్తు దార్శనికుడు ఆయన అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం దగ్గుబాటి సురేష్, ఉపాధ్యాయ నాయకులు వినయ్ కుమార్, న్యాయవాది జమ్మృద్ బాషా, ఎన్ వి ఎస్ ప్రసాద్, ప్రకాశరావు, నర్రా సాంబు, రౌతు వేణు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఉద్యమం యువతకు ఆదర్శవంతం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు, దేశసమైగ్రత లౌకికవాదం కోసం పోరాటం చేసిన భగత్ సింగ్ ఉద్యమ జీవితం నేటియువత ఆదర్శంగా తీసుకోవాలని సిపియం మండల కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి అన్నారు. ఆదివారం స్థానిక నారాయణస్వామి కాంప్లెక్స్ నందు సిపియం మండల కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి చిన్నవయస్సులో దేశప్రజల కోసం భగత్ సింగ్ ప్రాణాలను తృణంగా పెట్టారని అంతేకాకుండా దేశసమగ్రత లౌకిక ప్రజాస్వామ్యం ఏర్పాటులో భగత్ సింగ్ కీలకపాత్ర పోషించారని అన్నారు. ప్రస్తుతం పాలకులు కార్పొరేట్ సంస్థలకు ప్రతినిధులుగా ఉంటూ రాజకీయలబ్ధి కోసం మతోన్మాదాన్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్నారని ప్రజలు కేంద్రప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు వ్యతిరేకించాలని భగత్ సింగ్ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి, యస్.తిరుపతిరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన ఎన్టీఆర్ దంపతులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతపురం ఎస్సీ కాలనీలో రూబేన్ కుమార్తె వివాహ వేడుకల్లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, రజనీ దంపతులు పాల్గొని పెండ్లి కుమార్తెను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, దేవిరెడ్డి రాజారామిరెడ్డి, కత్తి తిరుపాలు కొండపోగు రాబర్ట్, ప్రసన్న, దేవ సహాయం, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొని పెండ్లి కుమార్తెను ఆశీర్వదించారు.

# రోజుకు రెండుసార్లు టీ, కాఫీలు లాగించేస్తారా?.. అయితే మీరు జాగ్రత్తగా ఉండాల్సిందే!

- చక్కెరతో టీ, కాఫీలు తీసుకుంటే డయాబెటిస్, ఊబకాయం వచ్చే అవకాశం
- కూల్‌డ్రింక్స్ కూడా తీసుకుంటే టైప్-2 డయాబెటిస్ వస్తుందన్న టీఐఎఫ్ఆర్ పరిశోధకులు
- టీ, కాఫీ, కూల్‌డ్రింక్‌లలో ఉండే సుక్రోజ్ కారణంగా కాలేయం, కండరాలు, చిన్న పేగులు దెబ్బతింటాయన్న అధ్యయనం



మీరు రోజుకు రెండుసార్లు టీ, కాఫీలు తాగుతారా? అయితే, ఇక నుంచి జాగ్రత్తగా ఉండాల్సిందే. తరచూ టీ, కాఫీలు తాగడంతోపాటు శీతల పానీయాలు తీసుకుంటే మధుమేహంతోపాటు ఊబకాయం వస్తుందని హైదరాబాద్‌లోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్) పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. రోజుకు రెండుసార్లు చక్కెరతో టీ, కాఫీలు తాగితే డయాబెటిస్‌తోపాటు ఊబకాయం వస్తుందని, కూల్‌డ్రింక్స్ కూడా తీసుకుంటే అదనంగా టైప్-2 మధుమేహం వస్తుందని ప్రొఫెసర్ ఉల్లాస్ ఎస్.కొల్తూర్, ప్రొఫెసర్ మహేందర్ తెలిపారు.


రెండేళ్లపాటు ఎలుకలపై నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెలుగుచూసినట్టు చెప్పారు. ఈ ప్రయోగ ఫలితాలను అమెరికాలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అధ్యయనం చేసిన గ్లోబల్ డైటరీ డేటాబేస్‌తో సరిపోల్చారు. తమ పరిశోధన పత్రాన్ని ఇటీవల ప్రముఖ అంతర్జాతీయ జర్నల్ 'న్యూట్రిషనల్ బయో కెమిస్ట్రీ'లో ప్రచురించినట్టు తెలిపారు.

టీ, కాఫీ, కూల్‌డ్రింక్‌లలో ఉండే సుక్రోజ్ కారణంగా కాలేయం, కండరాలు, చిన్న పేగులపై తీవ్ర ప్రభావం పడుతున్నట్టు అధ్యయనంలో తేలింది. కాబట్టి, టీ, కాఫీలను చక్కెర లేకుండా తీసుకునేందుకు ప్రయత్నించాలని, ఇక కూల్‌డ్రింక్స్ జోలికి వెళ్లకపోవడమే మంచిదని వారు వివరించారు.

# అవినీతికి కేరప్ దర్శి సి.డి.పి.ఓ

- సి.డి.పి.ఓ వేధింపులు తట్టుకోలేక 10 మంది టీచర్‌లు రాజీనామా
- ప్రతి పనిలో మాములు లేకపోతే వేధింపులు
- ఆమె మాట వినకపోతే వేధింపులే

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి సిడిపిఓ అవినీతి రోజు రోజుకు మితిమీరుతుంది. ప్రతి పనిలోను కమిషన్‌లే, డబ్బులు ఇవ్వకపోతే వేధింపులే, కక్కా లేక మింగాలేక అన్న తీరు గా అంగన్వాడీ కార్యకర్తలు తీరు ఉంది.దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు, కురిచేడు, దొనకొండ మండలాలతో దర్శి ప్రాజెక్ట్‌ను జిల్లా అధికారులు ఏర్పాటు చెశారు. ఈ ఐదు మండలంలోని గ్రామాల ను 15 సెక్టర్‌లు ఉన్నాయి. ఐదు మండలంలో 334 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి.ఒక్కొక్క కేంద్రంలో 3 సంవత్సరాలు వయస్సు వచ్చిన పిల్లలకు విద్యా బుద్దులు నేర్పేందుకు ఒక టీచర్, పిల్లలు సంరక్షణ చూసేందుకు ఒక ఆయా ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నియోజకవర్గం పరిధిలో 334 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు ప్రభుత్వంనుండి వచ్చే అలవెన్స్ డబ్బులలో సిడిపిఓకు మాములు ఇవ్వాలించిందే. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అన్నప్రాసన్నం, గర్భిణీలకు సీమంతాలు, ప్రీ స్కూల్ సంసిద్దత, కూరగాయలు, కట్టెలకు ప్రతి నెల డబ్బులు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. గత వైకాపా ప్రభుత్వంలో అంగన్వాడీ లకు అందించాలిసిన నిధులను విడుదల చేయలేదు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అంగన్వాడీ కార్యకర్తలు కలసి తమ గోడు వెళ్ళ బోసుకున్నారు. స్పందించిన సిబి ఈవెంట్స్ నిధులు మంజూరు చేశారు. ప్రతి అంగన్వాడీ కేంద్రానికి నెలకు సుమారు అరువందలు రూపాయలు ప్రభుత్వం అందిస్తుంది. 10 నెలలు బకాయిలను కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. అందులో 10 శాతం కమిషన్‌ను తన అనునాయులతో సిడిపిఓ వసూలు చేయిస్తుంది. అంగన్వాడీ కేంద్రాలలోని కట్టెలుకు, కూరగాయలకు అద్దె భవనాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది అందులోను కమిషన్‌లు ఇవ్వాలించిందే లేకపోతే వేధింపు లు తప్పువు. ముండ్లమూరు, శంకరాపురం, తురక పాలెం, లక్కవరం గ్రామాలలోని అంగన్వాడీ కార్యకర్తలు సిడిపిఓ వేధింపులకు తట్టుకోలేక ఉద్యోగాలు మనుకున్నారు. మరో పది మంది దాక ఆమె పెట్టి ఇబ్బందులు తట్టుకోలేక మనుకున్నారు. ముండ్లమూరు మండలంలో మారెళ్ల సెక్టార్ పరిధిలో ఒక ఆయా తన మాట వినటలేదని సెంటర్ విజిట్ కెళ్ళి పొయ్యి మీద ఉన్న కొడుగ్రుడ్డులు తీసుకొని ఆయా ఒడిలో సిడిపి ఓ పోసింది దీనితో ఆమె ఉద్యోగం మనుకున్నది. ఆమెను ప్రశానిస్తే సెంటర్‌ల విజిట్‌కు వెళ్లి వేధింపు లకు గురి చేస్తుంది. అదే సెంటర్‌కు పదే వెళ్లిది కానీ రిజిస్టర్‌లో సంతకం చేయదు. ఆమె వేధింపు లు గురుంచి దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దృష్టికి వెళితే సిడిపిఓ ఏమి చేస్తుందో అనే భయం అంగన్వాడీ కార్యకర్తలలో నెలకొని అధికారులకు గాని, డాక్టర్ లక్ష్మి చెప్పలేక పోతున్నారు. ఇంత జరుగుతున్న జిల్లా అధికారులు పర్యవేక్షణ లేకపోవడం విచిత్రంగా ఉందని పలువురు అంటున్నారు. దీనిపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ చేయాలని పలువురు కోరుతున్నారు.



## అంత్యక్రియలకు వారి వంతుగా ఆర్థిక సాయం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పేదల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి పేదల సమస్యలను తన సమస్యలుగా భావించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పేదలకు సమస్యలను పరిష్కారం చూపిన పోరాటాల యోధుడు జెల్డి భాగ్య శ్రీధర్ అని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు అన్నారు. జెల్డి భాగ్య శ్రీధర్ అకాల మృతికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు సంతాపం వ్యక్తపరిచారు. భాగ్య శ్రీధర్ అంత్యక్రియలకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో సిపిఐ పార్టీ ద్వారా ఎన్నో పోరాటాలు చేసి పేదల కోసం నిద్రలేని రాత్రులు గడిపి పేదల సమస్యల పరిష్కార యోధుడిగా నిలిచారన్నారు. ఏటువంటి స్వార్థం లేకుండా కుటుంబాన్ని కూడా పక్కనపెట్టి పేదల కోసం పనిచేసి సొంత గృహం కూడా ఏర్పాటు చేసుకోకుండానే మృతి చెందిన శ్రీధర్ కుటుంబానికి ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు,స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేజెండ్ల శ్రీనివాసరావు, గోపి, సువర్ణ రాజు, బీమా కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## యువత మహనీయులు అడుగు జాడల్లో నడవాలి




దర్శి, మేజర్‌న్యూస్: యువత మహనీయులు అడుగు జాడల్లో నడవాలని పలువురు అన్నారు. డాక్టర్ అంభేద్కర్ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశం కోసం తన 23 సంవత్సరంలోనే బ్రిటీష్ వారి చేతిలో ఉరిశిక్ష వేయబడి, దేశంకోసం అతిచిన్న వయస్సులోనే ప్రాణాలర్పించిన గొప్ప మహనీయుడు భగత్ సింగ్ 94'వ వర్ధంతిని ఘనమైన నివాళులతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జికూటివ్ మెంబర్ మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖ అధికారి కాకర్ల రఘురామయ్య, కపురం శ్రీనివాసరెడ్డి, ఎస్ఎన్ సీహెచ్ సుబ్బారావు, పాఠశాల అద్యాపకులు పాల్గొని ప్రసంగించారు.

# రామానంద ట్రస్టు ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో వాడరేవు ఆశ్రమం ఆవరణలో షుగరు వ్యాధికి ఉచిత వైద్య శిభిరం ఆదివారం నిర్వహించారు. వైద్య శిభిరంలో వివిధ ప్రాంతాల నుండి వేకువ జామునుండే వచ్చిన 1243 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. నెల రోజులకు సరిపడు మందులు ఉచితంగా అందజేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. శిభిరానికి హాజరైన వారందరికి అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేశారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వ్యాయామం, నడక అలవాటు చేసుకోవాలని చెప్పారు. వైద్య శిబిరంలో డాక్టర్ ఎం రాజ రాజేశ్వరి, డాక్టర్ కమలా రాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ ప్రకాష్ వైద్య పరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె.కృష్ణారావు, సాయి ఫణికిషోర్, చందన, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, ఎ.సురేష్, మిత్ర ల్యాబ్ వలి, గోపాల్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీటి వసతులు, సహాయక ఏర్పాట్లు చేశారు.



## ఇఫ్తార్ విందులో బాపట్ల, చీరాల శాసనసభ్యులు

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నిజాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు



మాఱెడ్డి శ్రీనివాసరావు,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు, మాజీ బాపట్ల పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించడమే నిజమైన దేశభక్తి




ఒంగోలు, మేజర్‌న్యూస్: నూనుగు మీసాల వయసులో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి, తమ ప్రాణ త్యాగాలను మాతృదేశ విముక్తి కోసం త్రుణపాయంగా అర్పించిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవుల పోరాట స్పూర్తితో అమెరికా లాంటి దేశాలు అమలు చేస్తున్న సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ పిలుపునిచ్చాడు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవల 94వ వర్ధంతి ఒంగోలులోని అంబేద్కర్ భవనం నుంచి స్థానిక చర్చి సెంటర్ వరకు కాగడాల ప్రదర్శన,ర్యాలీ జరిగింది. అనంతరం చర్చి సెంటర్లో భగత్ సింగ్‌ను ఉరి తీసిన సమయం సరిగ్గా 7:20 నిమిషాలకు నివాళులర్పించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల 50 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే వాటిని భర్తీ చేయడం లేదన్నారు, పై సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థులు, యువకులు పోరాటా లకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్, డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి పద్మ, పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఆర్.రామ్మో హన్, పిడియస్‌యు జిల్లా అధ్యక్షుడు శ్యామ్, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంక టేశ్వర్లు, సాగర్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు జాలన్న, రైతు కూలీ సంఘం నాయకుడు హనుమం తరావు, శివ, మహేశ్వరీ, మోజెస్, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

# నిధులు ఉన్నా.... అభివృద్ధి శూన్యం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: అంగట్లో అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని మాదిరిగా గ్రామాలలో పంచాయితీకి నిధులు ఉన్నప్పటికీ అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉంది దీనికి నిదర్శనం. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు లేకపోవడం ఆయా గ్రామాలలో ఇన్చార్జ్ గ్రామ కార్యదర్శులు నియమించడం పట్ల గ్రామాలు కొంటుపడుతున్నాయి. వీటిపై పట్టించుకునే అధికారులు కరువయ్యారు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న రోడ్డుమీద చెత్తాచెదారం రోడ్ల మీద పశువులు కట్టివేయడం కాలువలో మురుగునీలు నిండిన తీసినాథుడు కరువడం రోడ్లమీదనే మురుగునీరు పాడటం ఇది ఈ గ్రామాలలో ఈ మండలంలో జరుగుతున్న పనితీరు. అయితే ఈ మండలంలో 20 గ్రామపంచాయతీలో గాను ఏడు గ్రామపంచాయతీలకు పంచాయతీ కార్యదర్శులు లేరు ప్రస్తుతం ఆ ఏడు గ్రామపంచాయతీలు ఇన్చార్జ్ కార్యదర్శులతో పరిపాలన చేపడుతున్నారు. ఎన్ఎన్ కంద్రిక, పచ్చవ, శతకుపాడు, రామచంద్రాపురం, నర్సింగోలు, రెడ్డిపాలెం, పాలేటిపాడు ఈ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పోస్ట్ ఖాళీగా ఉన్నాయి. ఈ విషయంపై అధికారులు తెలిసిన పోస్టులు ఖాళీగా ఉన్న వాస్తమని చెప్పారు. ఇంచార్జ్ గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు ఇప్పటికైనా అధికారులు ఖాళీగా ఉన్న పంచాయతీ కార్యదర్శుల పోస్టులను భర్తీ



చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుచున్నారు. పంచాయతీలో నిధులు ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితి ఏర్పడటం ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో ఎంవి రమణమూర్తిని వివరణ కోరగా ఏడు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు లేకపోవడం వాస్తవమేనని జిల్లా అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లిన ఫలితం లేకుండా పోయిందని తాను ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నానని సమాధానం ఇచ్చారు.

## ప్రధాని మోడీ నిర్ణయాలు దేశ విభజనకు దారి తీస్థాయి

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనాలోచిత,అహంకారపూరిత నిర్ణయాలు దేశ విభజనకు దారి తీసే విధంగా ఉన్నాయని, ప్రొఫెసర్ విశ్వనాథ్ సజ్జ విమర్శించారు.ఆదివారం వేమూరులో విలేకరులతో మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బిజెపి పాలిత రాష్ట్రాలను ఒకరకంగాను, ఇతర పార్టీ పాలిత రాష్ట్రాలను ఒకరకంగానూ చూస్తూ కేంద్రం పక్షపాత ధోరణి అవలంబించడం మూలంగా కేంద్ర ప్రభుత్వ తీరుపై అనేక విమర్శలు వస్తున్నాయన్నారు, ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలకు చేయూతనివ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం వివక్ష ధోరణితో వ్యవహరించటం వల్ల రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధుల్లో బిజెపి పాలిత రాష్ట్రాలకు అధికంగాను అందిస్తూ దక్షిణాది రాష్ట్రాలను అప్పులలోకి నెట్టివేస్తుంది అన్నారు.అదికాక దక్షిణాదిలో బిజెపికి సముచిత స్థానం లేకపోవడం వల్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష చూపిస్తూ దక్షిణాది రాష్ట్రాలకు ఏ విధమైన చేయూత ఇవ్వకపోవడం వల్ల అనేక విమర్శలకు తావిస్తుందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి కూడా బిజెపి పాలిత రాష్ట్రాలకు



పరిమితమైందని, దక్షిణాది రాష్ట్రాల సహజ వనరులను కేంద్ర ప్రభుత్వ సహకారంతో బిజెపి నేతలు దోచేస్తున్నా రన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ స్థానాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు.ఆనాడు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలను పాటిస్తూ దక్షిణాది రాష్ట్రాలు ఒక్కరు లేక ఇద్దరు పిల్లలను కని జనాభా నియంత్రణకు కట్టుబడ్డారని ఉత్తరాది రాష్ట్రాలు ప్రభుత్వం నిర్ణయాలను తుంగలో తొక్కి జనాభా నియంత్రణ చేయలేదన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.ఇటువంటి నిర్ణయాలు కేంద్ర ప్రభుత్వానికి సముచితం కాదన్నారు. దక్షిణాది రాష్ట్రాల రాజకీయ పార్టీలు పార్లమెంట్ స్థానాల పునర్విభజనపై ఏకతాటికీ వస్తే అది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల దేశ విభజన వరకు దారి తీసే ప్రమాదం ఉందని ప్రొఫెసర్ విశ్వనాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ స్థానాల పునర్విభజన వాయిదా వేసుకుంటే మంచిదని విశ్వనాథ్ సూచించారు.

## అంగనవాడి కార్యకర్తలకు పిబిపిబి 3 రోజుల శిక్షణ

చీమకుర్తి, మేజరన్యూస్: ఐసిడిఎస్ ప్రాజెక్టు మద్దిపాడు పరిధిలోని కారుముదీవారిపాలెం జడ్పీహెచ్ఎస్ నందు 2 బ్యాచులు, నాగులుప్పలపాడు జడ్పీహెచ్ నందు 1 బ్యాచ్, చీమకుర్తి మండలం లోని బండ్లమూడి జడ్పీహె చ్ఎస్ నందు 1 బ్యాచ్, సంతనూతలపాడు మండలం లోని చిలకపాడు జడ్పీహెచ్ఎస్ నందు 1 బ్యాచ్, 2వ ఫేస్ లో 5 బ్యాచులలో మొత్తం 276 మంది అంగనవాడి కార్యకర్తలకు మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వను న్నట్లు, 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహి ంచబడుతుందని ప్రాజెక్టు అధికారి పి.ఆర్. ఇవాజిలి ఎన్ తెలిపారు. ముఖ్యంగా 0-3 సంవత్సరాల పిల్లలకు నవ చేతన, 3-6 సంవత్సరాల పిల్లలకు ఆదారిల ముఖ్యమై న అంశములు, నవచేతన అనునది నవజాత శిశువు, 3-6 సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులకు ఎడ్యుకేషన్ పై అవగాహన మరియు 3-6 సంవత్సరాల పిల్లల ఎడ్యుకేషన్ ఇది అంగనవాడి విద్యలో కొత్త అంశం అని తెలిపారు. అంతేకాక బిడ్డ తల్లి గర్భంలో పుట్టిన నాటి నుండి పుట్టిన ఆరు సంవత్సరాల వరకు బిడ్డకు సంబంధిం చిన పిల్లల పెంపకం మరియు సంరక్షణ గురించి చిన్నారుల ప్రథమ బాధ్యత మొదటిగా తల్లిదండ్రులది, ఇందులో భాగంగా పిల్లల ఎదుగుదల పోషకాహారం సమగ్ర అభివృద్ధికి చేయాల్సిన అంశములపై శిక్షణ ఇవ్వనున్నట్లు, శిక్షణ అంశములను అర్థము చేసుకొని, క్షేత్రస్థాయిలో తల్లులకు అవగాహన కలిగించేలా అంగన వాడి కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరుగు తుందని, 3-6 సంవత్సరాల ప్రతి చిన్నారికి ప్రతిరోజు కనీసం రెండు గంటల పాటు ప్రీ స్కూల్ కార్యక్రమాలు అందించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

## శుభ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ లక్ష్మి దంపతులు

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తానంచింతల గ్రామంలో టిడిపి నాయకులు కాకర్ల మల్లికార్జున, నాగేంద్రం దంపతుల కుమార్తె శివమణి ఓణీల బహుకరణ కార్యక్రమాలో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులుపాల్గొని చిన్నారిని అశ్వరాధించారు.ఈ కార్యక్రమం లో తనంచింతల గ్రామ నాయకులు, దారం సుబ్బారావు, మారెళ్ల వెంకటేశ్వర్లు, చిన్న, కోమిరిశెట్టి సత్యం, సందు రామయ్య, మారం శ్రీనివాస రెడ్డి,



అంబటి గోవిదరెడ్డి, వీర నాగిరెడ్డి, బాష్యం పిచ్చయ్య, తదితర నాయకులు, మహిళలు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులుపాల్గొన్నారు.



## అమరవీరుల దినోత్సవ సభ

బాపట్ల, మేజర్‌న్యూస్: భారతదేశ స్వాతంత్ర్య సముపార్జన కోసం భగత్ సింగ్ ,రాజ్ గురు ,సుఖదేవులు 1931 మార్చి 23వ తేదీన నవ్వుతూ ఉరికంభాన్ని అధిరోహించారని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ తెలియజేశారు. ఆ అమరవీరుల త్యాగస్మృతి గా మార్చి 23వ తేదీ అమరవీరుల దినోత్సవంగా ప్రకటించబడినదని వివరించారు. బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన అమరవీరుల దినోత్ససభ కు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. సాహితీ భారతి ఉపాధ్య క్షులు మద్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ భగత్ సింగ్ మంచి రచయిత అని కూడా అన్నారు. భగత్ సింగ్ జైలు లో ఉన్నప్పుడు 404 పేజీల డైరీ రాశారన్నారు. నేనెందుకు నాస్తి కుడనయ్యాను అనే రచన కూడా రాశారు అని తెలియజేశారు. సాహితీ భారతి కోశా ధికారి ఆదం షఫీ మాట్లాడుతూ నా విడుదల కన్నా నా మరణమే బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూలదోయ గలదని నా విశ్వాసం అని తండ్రి పెట్టుకున్న క్షమా భ్యర్థనను కూడా తోసి పుచ్చి న నిజమైన దేశభక్తుడు భగత్ సింగ్ అని ప్రశంసించారు. సాహితీ భారతి సభ్యులు దగ్గుమల్లి శామ్యూల్ మాట్లా డుతూ విప్లవం వర్ధిల్లాలి (ఇంక్విలాబ్ జిందాబాద్)అనే నినాదాన్ని సృష్టించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. ఈ సభలో ఏం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామ చంద్రమూర్తి కాళిదాసు తదితరులు భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## రెడ్ల అన్నదాన సత్రం సలహాదారులుగా కాసు వెంకటేశ్వర రెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: కొనకనమిట్లమండలం గార్లదిన్నె గ్రామం శ్రీ వెలుగొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో శ్రీ యోగి వేమన రెడ్ల అన్న దానసత్రం గౌరవ సలహాదారులుగా ఎన్నారై. ప్రముఖ పారిశ్రామికవేత్త. కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాసు వెంకటేశ్వర రెడ్డిని కమిటీ సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గౌరవ సలహాదారులు కాసు వెంకటేశ్వరరెడ్డిని శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ యోగి వేమన రెడ్ల అన్నదాన సత్రం అభివృద్ధి కార్యక్రమాలపై కమిటీ సభ్యులు చర్చించు కోవటం జరిగింది. వచ్చే సంవత్సరం శ్రీ వెలుగొండ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నాటికి రెడ్ల సత్రం కు మిగిలిన పనులను దాతల సహకారంతో రూపు రేఖలు మార్చాలని . అందుకు తన వంతుగా కావాల్సిన ఏర్పాట్లు చేస్తానని నూతనంగా రెడ్ల సత్రం గౌరవ సలహాదారులు గా బాధ్యతలు చేపట్టిన కాసు వెంకటేశ్వర రెడ్డి కమిటీ సభ్యుల సమక్షంలో హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో శ్రీ యోగివేమన ఎడ్ల అన్న సత్రం గౌరవ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి. అధ్యక్షులు తాతి రెడ్డి పెద్ద వెంకటరెడ్డి. ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి వెంకట్ రెడ్డి. కోశాధికారి ఆర్ వి సుబ్బారెడ్డి. ఉపాధ్యక్షులు ఎక్కంటి సుబ్బారెడ్డి. ఉప ప్రధాన కార్యదర్శి సాని కొమ్మ రామిరెడ్డి. తదితరులు ఉన్నారు.

## లక్ష్యమే గమ్యం.. అధిగమిస్తేనే విజయం

### పొట్టకూటి కోసం పేదరికం దాటి అమెరికాకు పయనం

### నాడు దగ్గరికి రానివ్వనివారే.. నేడు బ్రహ్మరథం

### మనిషి తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన కాసు



పొదిలి, మేజర్‌న్యూస్: ఆయన ఓ పేదరిక కుటుంబంలో పుట్టారు.. రెండు పూటలా సరిగా తినడానికి కడుపునిండా తిండి లేకపోయినప్పటికీ.. చదువుకోవాలనే దృఢమైన సంకల్పంతో.. స్వగ్రామంలో చదువుకునే వసతి లేనప్పటికీ.. అతి పిన్న వయసులో పట్టు వీడని విక్రమార్కుడి వలె.. చదువుకోవాలనే లక్ష్యంతో అనునిత్యం కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి తన లక్ష్యాన్ని సాధించారు. ఏ వ్యక్తి అయినా లక్ష్యం ఎంచుకొని పనిచేస్తే విజయం సాధించడం పెద్ద కష్టం కాదని ఆయన నిరూపించారు. ఆయన పయనం మారుమూల పల్లె స్థాయి నుండి అమెరికాకు వెళ్లే వరకు వచ్చింది. నిత్యం కష్టపడుతూ అంచలంచలుగా కష్టాలను అధిగమించారు. ఆయన పడ్డ కష్టం మరెవరు పడకూడదనే లక్ష్యంతో కాసు చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎంతోమంది అభాగ్యులకు సహాయం అందిస్తున్నారు. ఆయన ఎవరో కాదు. కొనకనమిట్ల మండలం బచ్చలకూరపాడు గ్రామంలో ఓ నిరుపేద కుటుంబంలో పుట్టిన కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎన్నారై కాసు వెంకటేశ్వరరెడ్డి.

## లయన్స్ క్లబ్ కుర్చీలు, ఫ్యాన్లు, బీరువా బహుకరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తపట్నం మండలంలోని డిడి కాలనీలో గల హైస్కూల్ నందు స్కూలుకి స్కూలు హెడ్మాస్టర్ సూర్య కుమారి కోరిక మేరకు స్కూలుకు కొత్తపట్నం మండల ఎంఈఓ పద్మావతి ఆధ్వర్యంలో ఒక బీరువా, కుర్చీలు, ఫ్యాన్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తపట్నం మండల ఎంఈఓ పద్మావతి రావడం జరిగినది. ఈ కార్యక్రమంలో డీటీ కాలనీలో గల ఎలిమెంటరీ స్కూల్ హెడ్ మాస్టారు సూర్యకుమారి, వారి స్టాఫ్, టీచర్లు చార్లెస్ బాబు, హనుమంతరావు, మాధవి, మేరీ జయలత, వేణు, విద్యార్థుల తల్లిదండ్రులు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ అధ్యక్షులు ఈదర వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గ్రందే పార్థసారథి, కార్యదర్శి బొమ్మిశెట్టి లక్ష్మణస్వామి, క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్, క్లబ్బు పూర్వ అధ్యక్షులు తమ్మన ఆంజనేయులు, పబ్బిశెట్టి జనార్ధన్, క్లబ్ చార్టర్ అధ్యక్షులు గోపాల్, క్లబ్ సభ్యులు విజయ్, కోడూరు కిషోర్, నందకుమార్, రాంబాబు, కృష్ణ, రవికుమార్, ప్రసాద్, ఆర్యభవన్ సుబ్రహ్మణ్యం, కరూర్ వైశ్యా బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, సత్యనారాయణ, మిగిలిన సభ్యులందరూ పాల్గొనడం జరిగింది. కుర్చీలు, ఫ్యాన్లు పల్లపు సుబ్బయ్య, బీరువాను బియ్యపు విజయ్ కుమార్ అందచేశారు.

## పొదుపు గ్రూపులోని వయోజనులకు ఉల్లాస్ పరీక్ష



తర్లుపాడు, మేజర్‌న్యూస్: పరీక్షలు మొత్తము 3విభాగాలుగా ఉంటుంది. చదవడం, రాయడం, గణితం ఒక్కక్క విభాగానికి 50 మార్కులచొప్పున మొత్తం 150 మార్కులకు ప్రశ్నాపత్రం ఉంటుంది. ఒక్కక్క విభాగంలో 50 మార్కులకు గాను కనీసం 20 మార్కులు వచ్చి మొత్తము 150 మార్కులకు కనీసం 60 మార్కులు రావాల్సి ఉంటుంది. గ్రేస్ మార్కులు మొత్తము మార్కుల మీదా 5 మార్కులు కలపవచ్చు. తర్లుపాడు మండలంలో మొత్తం 4 ఉల్లాస్ ఎగ్జామ్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈఉల్లాస్ ఎగ్జామ్ సెంటర్లు తర్లుపాడు ఉర్దూ స్కూలు 120మంది, గర్ల్స్ స్కూల్ 130మంది, తుమ్మల చెరువు ఉర్దూ స్కూలు 190 మంది, నాగెల్లముడుపు బిసి స్కూలు 100మంది సభ్యులు ఉల్లాస్ ఎగ్జామ్ కు హజరవుతున్నారు. మొత్తము 541 మంది వయోజనులు ఈ ఉల్లాస్ ఎగ్జామ్‌కూ హాజరవుతారన్నారు. ఎగ్జామ్‌లో సక్సెస్‌ఫుల్ వారందరికి వయోజనులకు విద్య నేర్పించి మెరిట్ సర్టిఫికెట్ జిల్లా కలెక్టర్ అందచేస్తారని, వయోజనులకు విద్య నేర్పించిన వాలంటరీ టీచర్లుకు కూడ కలెక్టర్ ద్వారా ప్రశంసా సర్టిఫికెట్లు అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, యంఇవో, అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్ రవీంద్ర రెడ్డి విఓఎలు, వాలంటరీ టీచర్లు, అకౌంటెంట్ యమ్ఎస్ఓబిలు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశ స్వాతంత్ర్యం పోరాటంలో కేవలం 23ఏళ్లకే ఉరి కంభాన్ని ముద్దాడి ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతిని మార్చి 23న పురస్కరించుకుని నగరంలో భగత్ సింగ్ కాలనిలో డివైఎఫ్ఐ నగర్ కమిటీ ఆధ్వర్యంలో నగర ఉపాధ్యక్షులు కె.వంశీధర్ అధ్యక్షతన భగత్ సింగ్ ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించటం జరిగినది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ఓ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం చిన్న వయస్సులో ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజు గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, అవినీతి దేశాన్ని పట్టి పీడిస్తున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. డివైఎఫ్ఐ మాజీ నాయకులు తంబి శ్రీను మాట్లాడుతూ ఒంగోలు నగరంలో భగత్ సింగ్ కాలనిలో సైడ్ కాలవలు నిర్మించి సిమెంట్ రోడ్డు వేయాలన్నారు. నగర శివారు కాలనిలలో ట్యాంకర్లతో తాగేందుకు మంచి నీళ్లు 5రోజుల ఒకసారి ఇంటికి 3డ్రమ్ములు చొప్పున ఇస్తున్నారన్నారని అవి సరిపోక డబ్బులు పెట్టీ కొనేశక్తి లేక కాలని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర నాయకులు పి.నాని, పి.వెంకటరావు, రామకృష్ణ, గుంజి శ్రీను, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## పేస్‌లో ఎలక్ట్రానిక్ సర్క్యూట్ అనాలసిస్‌పై అవగాహన



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ సర్క్యూట్ అనాలసిస్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బిటెక్ ద్వితీయసంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 10 సంవత్సరాల అనుభవం కలిగిన క్విస్ ఇంజనీరింగ్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.జి.ఏడుకొండలు పాల్గొన్నారు. ఆయన ఎలక్ట్రానిక్ సర్క్యూట్ అనాలసిస్ ప్రాధాన్యతను వివరించారు. 5జి టెక్నాలజీ సందర్భంలో ఎలక్ట్రానిక్ సర్క్యూట్లు ట్రాన్స్మిషన్ లైన్లను అర్థం చేసుకోవడం ప్రాముఖ్యతను వివరిస్తూ 5జి టెక్నాలజీలో ఎలక్ట్రానిక్ సర్క్యూట్ విశ్లేషణ కీలక పాత్ర పోషిస్తుంది, సమర్థవంతమైన, నమ్మదగిన ఆర్ఎఫ్ ఫ్రంట్-ఎండ్ మాడ్యూళ్ల అభివృద్ధిని అనుమతిస్తుంది, నోయిస్ తగ్గింపు, సామర్థ్యం మెరుగుదల, బహుళ రేడియో ట్రాన్స్మిటర్ల సహజీవనం వంటి సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ మద్దిసెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కోర్ రంగలో అవగాహన పొందాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జీవికే మూర్తి, డీన్ అకాడమిక్స్ సీవీ సుబ్బారావు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.అప్పారావు, తదితరులు పాల్గొని విద్యార్థులకు ఇలాంటి శిక్షణా ద్వారా నైపుణ్యం మెరుగుపరుచుకోవలని విద్యార్థులను ప్రోత్సహించారు.

## వెంకయ్య ఆశ్రమంలో అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: కోరిగుంట్లలోని వెంకయ్య ఆశ్రమంలో మార్టూరు వాస్తవ్యులు ఐకాన్ ఇండియా బిజినెస్ అవార్డు గ్రహీత అవిర్నేని శ్రీకాంత్ (మున్నా) పుట్టినరోజు సందర్భంగా వారి ఫ్రెండ్స్ వెంకట్ (ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పి.ఎ), అశోక్, అనిల్, ఫణి, మణికంఠ, సతీష్, కుటుంబ సభ్యులు వృద్ధులకు అన్నదానం చేశారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పిఎ వెంకట్ మాట్లాడుతూ ఆశ్రమానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. చిన్న వయసులోనే ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న తన్నీరు రాజేష్‌ను అభినందించారు.

## ఉపాధ్యాయ సీనియర్టి జాబితాలు మెరిట్ కం రోస్టర్ విధానంలో తయారు చేయాలి : బిటిఏ



ఒంగోలు, మేజర్‌న్యూస్: బహుజన్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశానికి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కర్ర దేవ సహాయం అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏల్చూరి మాధవరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలు మెరిట్ కం రోస్టర్ విధానంలో తయారు చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏల్చూరి మాధవరావు డిమాండ్ చేశారు. జిల్లా పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటించి ఉన్నారు. ఆ జాబితాలో కేవలం మెరిట్ ఆధారంగా తయారు చేశారని వాటి వలన ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్ని వర్గాల మహిళలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని జాబితాలు వెంటనే సవరించాలని ఆయన కోరారు. ఈ విషయంపై సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారులతో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి మెరిట్ కం రోస్టర్ విధానం కొరకు బహుజన టీచర్స్ అసోసియేషన్ పోరాటం చేస్తుందని బహుజన ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణ బిటిఏ లక్ష్యమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఉద్యోగులకు 30శాతం ఐ ఆర్ వెంటనే ప్రకటించాలని 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే నియమించాలని ఆయన కోరారు. నాలుగు సంవత్సరాల క్రితం పెట్టుకున్న సరెండర్ లీవ్లు ఇంతవరకు మంజూరు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో చర్చించి సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యక్ష కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పారాబత్తిన జాల రామయ్య, రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల శరత్ చంద్రబాబు, జిల్లా నాయకులు జగన్నాథం ప్రసాదరావు, గంటనపల్లి శ్రీనివాసులు, నూక తోటి కుమారస్వామి, కొండమూరి కొండల రాయుడు, చెక్క కోటేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## కిడ్నీల్లో రాళ్లకు.. ఏడు ప్రధాన కారణాలు ఇవే..!

ఈ మధ్య కాలంలో చాలా మందిలో కిడ్నీల్లో రాళ్ల సమస్య వేధిస్తోంది. మారిన జీవన శైలి, మారిపోయిన ఆహార అలవాట్లు దీనికి కారణమని చాలా మంది భావిస్తుంటారు. అయితే దీనికి మరికొన్ని అంశాలు కూడా కారణం అవుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మందులు వాడినా కూడా కొందరిలో తరచూ రాళ్లు ఏర్పడుతూనే ఉంటాయని వివరిస్తున్నారు. దీనికి సంబంధించి ఏడు కీలక కారణాలను వివరిస్తున్నారు.

**వంశపారంపర్యంగా, జన్యుపరంగా...**

కొందరిలో వంశపారంపర్యంగా, జన్యుపరంగా కూడా కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల మన ముందు తరాల్లో ఎవరెవరికి కిడ్నీల్లో రాళ్ల సమస్య ఉందన్నది పరిశీలిస్తే.. మనం ఎంత వరకు ఈ సమస్య బారినపడవచ్చన్నది గుర్తించి జాగ్రత్తపడవచ్చని సూచిస్తున్నారు.

**కొన్ని రకాల అనారోగ్య పరిస్థితులు**

హైపర్ థైరాయిడిజం, యూటీఐ, కొన్ని రకాల జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారిలో కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి వారు వైద్యులను సంప్రదించి, తగిన చికిత్స చేయించుకుంటే లాభం ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

**అధిక బరువు, శారీరక శ్రమ లేకపోవడం**

కొత్త కొత్త టెక్నాలజీలు వచ్చిన కొద్దీ మనకు ఏ మాత్రం శారీరక శ్రమ లేకుండానే చాలా వరకు పనులు పూర్తవుతున్నాయి. దీనికితోడు అధిక కొవ్వు ఉండే ఆహారం తీసుకోవడమూ పెరిగింది. ఈ రెండింటి వల్ల అధిక బరువు, ఊబకాయం సమస్య వస్తోంది. ఇది శరీరంలో మూత్రం పరిస్థితిని మార్చి కిడ్నీల్లో రాళ్లకు కారణం అవుతోందని నిపుణులు తేల్చి చెబుతున్నారు.

**అధిక కొవ్వులు ఉండే ఆహారం..**

జంతు సంబంధిత కొవ్వులు, కొన్ని రకాల నూనెలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయులు బాగా పెరుగుతాయని, రాళ్లు ఏర్పడటానికి దారితీస్తాయని నిపుణులు చెబుతున్నారు.

**అధికంగా ఉప్పు వాడకం...**

ఆహారంలో అధికంగా ఉప్పు వాడటం, జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ వంటివి తీసుకున్నప్పుడు.. ఉప్పులోని సోడియం వల్ల శరీరంలో క్యాల్షియం స్థాయులు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇది రాళ్లు ఏర్పడటానికి దారి తీస్తుందని స్పష్టం చేస్తున్నారు.